## రాబోయే

# జ్ఞాపకార్థ విందు



# రాబోయే జ్ఞాపకార్థ విందు

# THE COMING MEMORIAL SUPPER

**R 5191**

www.foodfornewcreature.com

# రాబోయే జ్ఞాపకార్థ విందు

## "నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడి." – 1 కొరింథీయులకు 11:24,25.

మన పాపముల కోసమే కాకుండా, సర్వలోకము యొక్క పాపముల కోసం కూడా మన ప్రభువు అర్పించిన తన గొప్ప బలికి ఒక జ్ఞాపకార్థంగా ఆయన ఏర్పాటు చేసిన ఈ విందు, దాని సముచితత్వంలోనూ (appropriateness) మరియు దాని సరళతలోనూ (simplicity) ఎంతో విశిష్టమైనదిగా ఉన్నది. ఈ లోకంలోని గొప్పవారు తమ జ్ఞాపకార్థాలను శాశ్వతం చేసుకోవడానికి ఎల్లప్పుడూ చాలా భిన్నమైన మార్గాలనే వెతికారు. వారు తమ అనుచరులకు తమ యోగ్యతలను మరియు తమ గొప్పతనాన్ని ఏ విధంగా గుర్తు చేయాలనుకున్నప్పటికీ, అది ఖచ్చితంగా వారి మరణాన్ని గుర్తుచేసుకోవడం ద్వారా లేదా దానిని స్మరించుకోవడం ద్వారా మాత్రం కాదు– ముఖ్యంగా, మన ప్రభువు విషయంలో వలె, అది అవమానకరమైన మరియు నిందాపూర్వకమైన మరణం, ఒక దుర్మార్గుడిగా (malefactor) మరియు నేరస్థుడిగా పొందిన మరణం అయితే అసలే కాదు. మరొకరైతే, బహుశా, తన శక్తివంతమైన కార్యాలలో కొన్నింటిని స్మరించుకుంటూ పతకాలను తయారు చేయమని సూచనలు ఇచ్చి ఉండవచ్చు–ఉదాహరణకు, లాజరును లేపడం, లేదా సముద్రంపై తుఫానును నిమ్మళింపజేయడం, లేదా ప్రజలు దారి పొడవునా తాటి కొమ్మలను పరిచి, 'రాజుకు హోసన్నా!' అని కేకలు వేస్తుండగా జెరూసలేములోకి విజయవంతంగా ప్రవేశించడం వంటివి.

కానీ, మన ప్రభువు తనను జ్ఞాపకంగా లేదా చిహ్నంగా ఉంచుటకు, తన దృష్టిలోను, దేవుని దృష్టిలోను అత్యంత శక్తివంతమైన కార్యముగా లెక్కించబడిన దానినే ఎంచుకున్నాడు. అదే – మన కొరకు ఆయన

అర్పించిన పాప పరిహారార్థ బలి. ఇది ఆయన సేవలోని ఇతర ఏ అంశానికన్నా ఎక్కువగా, ఆయన నిజమైన అనుచరులు మాత్రమే పూర్తిగా అర్థం చేసుకుని అభినందించే విషయమై ఉంది. నిజమే, ఆయన అనుచరులు ఆయన అద్భుతమైన మాటలను లేదా కార్యాలను స్మరించుకునే ఏ విషయానైనా అభినందించి ఉండేవారు, కానీ లోకసంబంధులైనవారూ కూడా అటువంటి వాటిని అభినందించగలిగి ఉండేవారు. కానీ, మన ***విమోచన క్రయధన బలి*** (***Ransom-Sacrifice***) గా ఆయన మరణం యొక్క విలువ అటువంటిది కాదు, ఇది మన సమాధానానికి [reconciliation – దేవునికి మరియు మానవునికి మధ్య పాపం కారణంగా ఏర్పడిన అగాధాన్ని తొలగించి, తిరిగి సమాధానాన్ని నెలకొల్పడం] మరియు దేవునితో ఏకత్వానికి [at-one-ment – ఇది కేవలం పాప క్షమాపణ లేదా ప్రాయశ్చిత్తం మాత్రమే కాదు, దేవుని చిత్తంతో మానవుని చిత్తం పూర్తిగా ఏకీభవించడం] పునాది, దీనిని ప్రతిష్ఠించబడిన చిన్న మంద–అనగా ఏర్పరచబడిన వారు (The Elect) తప్ప మరెవరూ ఇప్పటికీ పూర్తిగా గ్రహించలేదు. మరియు వీరి కోసమే జ్ఞాపకార్థాన్ని ఏర్పాటు చేయబడి స్థాపించబడింది. [ఇస్కారియోతు] యూదా అక్కడ ఉన్నప్పటికీ, అతనికి ఒక [రొట్టె] ముక్క (sop) ఇవ్వబడింది మరియు విందు ముగియకముందే అతను ఇతరుల నుండి బయటకు వెళ్ళిపోయాడు; ఈ యుగ ముగింపులో, చిన్న మంద తమ ప్రభువు యొక్క శ్రమలలో ఆయనతో పాలుపొంది తమ భాగాన్ని పూర్తి చేయడానికి ముందే, సత్యము అనే [రొట్టె] ముక్క (sop) ఎంత బలంగా మారుతుందంటే, దేవుని గొర్రెపిల్ల లోకము యొక్క పాపములను తీసివేయుటకు చెల్లించిన ***విమోచన క్రయధనాన్ని*** (***Ransom***) సరిగ్గా అభినందించని మరియు విలువైనదిగా పరిగణించని వారందరినీ విశ్వాసుల సహవాసము నుండి మరియు సమాజము నుండి బయటికి పంపివేస్తుందని ఇది నిస్సందేహంగా సూచిస్తోంది.—**1 యోహాను 2:19**.

# పస్కా విందు యొక్క తేదీ
# DATE OF THE PASCHAL SUPPER

యూదులు ఈజిప్టు బానిసత్వం నుండి విముక్తి పొందినదానిని, అప్పట్లో తమ మొదటి సంతానం లేదా తొలిచూలు బిడ్డలు రక్షింపబడినదానిని జ్ఞాపకంగా ఉంచుకునేందుకు పస్కా భోజనంలో గొర్రెపిల్లను తినేవారు. ఆ పస్కా భోజన తేదీని వారు యూదుల కాలగణన విధానం ప్రకారం, అంటే చంద్ర కాలమానం (lunar time) ప్రకారం లెక్కించేవారు (**నిర్గమకాండము 12:2–14**). మనం నెలలను విభజించే పద్ధతికి భిన్నంగా, వారు కొత్త చంద్రుని [అమావాస్య తర్వాత కనిపించే నెలవంక] రాకను బట్టి కొత్త నెల ప్రారంభాన్ని నిర్ణయించేవారు; మరియు సూర్య కాలమానానికి (solar time) మరియు చంద్ర కాలమానానికి (lunar time) మధ్య ఉన్న వ్యత్యాసాన్ని, ఎల్లప్పుడూ వసంత విషువత్తు లేదా సమాన రాత్రి – పగలు [Spring Equinox – వసంతకాల ప్రారంభంలోని పగలు మరియు రాత్రి సమానంగా ఉండే రోజు] కాలంలో కనిపించే కొత్త చంద్రునితో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించడం ద్వారా వారు సరిచేసేవారు. తమ మతపరమైన పండుగలను జరుపుకోవడంలో యూదులు ఇప్పటికీ ఈ గణన పద్ధతినే అనుసరిస్తున్నారు. మరియు మన ప్రభువు, అపొస్తలులు మరియు ఆదిమ సంఘం మన ప్రభువు యొక్క చివరి విందు (last supper) ను వార్షికంగా జరుపుకునే తేదీని నిర్ణయించడానికి ఇదే నియమాన్ని అనుసరించినందున, మనము కూడా దీనినే అనుసరిస్తాము.

హీబ్రూ క్యాలెండర్ ప్రకారం, ఈ సంవత్సరం (1913) వసంత విషువత్తు లేదా సమాన రాత్రి – పగలు (Vernal or Spring Equinox) తర్వాత వచ్చే మొదటి కొత్త చంద్రుడు ఏప్రిల్ 8 వ తేదీన వస్తున్నట్లు లెక్కించబడింది——బహుశా, ఇది యెరూషలేములో కనిపించిన చంద్రుడి

ఆధారంగా కావచ్చు. దానికి ముందు రోజు సాయంత్రం 6 గంటలకు యూదుల పవిత్ర సంవత్సరంలో మొదటి నెల అయిన నిసాన్ నెలలోని మొదటి రోజు ప్రారంభమవుతుంది. నిసాన్ 1వ తేదీ నుండి హెబ్రీయులు లెక్కించడం ప్రారంభించేవారు, మరియు పదవ రోజున పస్కా గొర్రెపిల్లను మంద నుండి ఎంపిక చేసేవారు. పదునాల్గవ రోజున (**పౌర్ణమి** సమయంలో ★ ) "సాయంత్రాల మధ్య" (నిసాన్ 13వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి నిసాన్ 14వ తేదీ సాయంత్రం 6 గంటల మధ్య ఏ సమయంలోనైనా) గొర్రెపిల్లను చంపి భుజించాల్సి ఉంటుంది. పదిహేనవ రోజున వారి పస్కా పండుగ [Passover Feast – యూదుల వాడుకలో కొన్నిసార్లు మొత్తం ౮ రోజుల కాలాన్ని సూచిస్తుంది – **లూకా 22:1**, కానీ, సాధారణంగా ౭ రోజులు పులియని రొట్టెల పండుగ – Unleavened Bread Feast అని **నిర్గమకాండము 12:16** చూడగలము] ప్రారంభమై ఏడు రోజుల పాటు కొనసాగుతుంది, మొదటి మరియు ఏడవ రోజులు ప్రత్యేకంగా పరిశుద్ధమైనవిగా, విశ్రాంతి దినాలుగా లేదా "గొప్ప" దినాలుగా ఆచరించబడతాయి (**నిర్గమకాండము 12:16**). పదహారవ రోజున, యవల కోత (barley harvest) యొక్క ప్రధమ ఫలాల అర్పణను ఒక ఓమెరును [దాదాపు 2 లీ.] ప్రభువుకు అర్పించేవారు, మరియు యాభై రోజుల తర్వాత (పెంతెకొస్తు రోజున) వారు ప్రభువు ఎదుట రెండు రొట్టెలను అల్లాడించు అర్పణముగా అర్పించేవారు.–**లేవీయకాండము 23:17**.

---

★ సూర్యుడు క్రీస్తు రాజ్యానికి ఎలాగైతే సూచనగా ఉన్నాడో, అలాగే చంద్రుడు ఇశ్రాయేలు దేశానికి సూచనగా ఉన్నాడు (**ప్రకటన 12:1**). 12 మరియు కొన్నిసార్లు 13 చంద్ర మాసాలు ఆ దేశపు గోత్రాలకు సూచనగా ఉన్నాయి. క్రీస్తు సిలువ వేయబడిన సమయంలో చంద్రుడు ***సంపూర్ణంగా*** ఉన్నాడు. అక్కడ నుండి అది వెంటనే క్షీణించడం (wane)

ప్రారంభించింది మరియు అంతకుముందు అది ఎంత కాలమైతే వృద్ధి చెందిందో అంతే కాలం వరకు క్షీణించింది (waned) [**యెషయా 40:2, యిర్మీయా 16:18**]. కాబట్టి, ఇశ్రాయేలు చరిత్రలోని రెండు సమాన భాగాల మధ్య క్రీస్తు మరణం ఒక మలుపుగా ఉన్నది. పరిశుద్ధ లేఖనాలలో అధ్యయనాలు, సంపుటి-2 (Studies In The Scriptures, Vol. II.,) పేజీ 218 [ఆంగ్లంలో] చూడండి.

అపవిత్రులుగా ఉన్నందున పస్కాను దాని సరైన సమయంలో సరిగ్గా ఆచరించలేని యూదులకు, ***రెండవ*** నెల 14వ తేదీన (తదుపరి పౌర్ణమి సమయంలో—**సంఖ్యాకాండము 9:8-13**) అలా చేయడానికి అనుమతి ఇవ్వబడింది; దీని ద్వారా లభించే పాఠం ఏమిటంటే, మెస్సీయను విమోచకుడిగా తమకు అందించినప్పుడు (అజ్ఞానం వల్ల) ఆయనను అంగీకరించకుండా ***నిరోధించబడిన*** వారందరికీ, ***సమస్తమును తిరిగి యథాస్థితికి చేర్చే*** లేదా ***అన్నిటికి కుదురుబాటు వచ్చే కాలములలో*** (***Times of Restitution of all things***), వారి దేశము (చంద్రుడు) తరువాతి కోతలో (latter Harvest) తిరిగి ఆశీర్వాదాలతో ***నిండుగా*** [పౌర్ణమిగా] ఉన్నప్పుడు అలా చేయడానికి ఒక అవకాశం లభిస్తుంది.

---

యూదులు ప్రతి సంవత్సరం చేసే ఈ కార్యాలు, మనం ఇప్పటికే చూసినట్లుగా, గొప్ప మరియు మరింత అద్భుతమైన సంఘటనలకు నీడలుగా (types) ఉన్నాయి. పదవ రోజున గొర్రెపిల్లను ఎన్నుకోవడం అనేది దేనికి నీడగా ఉన్నదంటే, ఆ నిజమైన (antitypical) పస్కాలో, ఒకవేళ ఇశ్రాయేలీయులు ఆశీర్వదించబడి, జ్యేష్ఠులైన సంఘంగా గుర్తించబడాలంటే, వారు యేసును ***అప్పుడే***, అనగా ఆ పస్కా పండుగకు ఐదు రోజుల ముందు మరియు ఆయన సిలువ మరణానికి నాలుగు రోజుల ముందు అంగీకరించాలి. మరియు ఖచ్చితంగా అదే తేదీన మన ప్రభువు ఆ దేశానికి—వారి రాజుగా గాడిద పిల్లపై నగరంలోకి ప్రవేశించినప్పుడు తనను తాను చివరిసారిగా

సమర్పించుకున్నారు. (**యోహాను 12:12-16** తో పోల్చండి.) అయితే, వారు, దేవుని గొర్రెపిల్లను అంగీకరించడంలో నిర్లక్ష్యం చేసిన వెంటనే తిరస్కరించబడ్డారు మరియు నీడ అయిన జ్యేష్ఠులుగా ఉండే స్థితిని కోల్పోయారు.

14వ రోజు (ఈ సంవత్సరం [1913] ప్రకారం ఇది ఏప్రిల్ 20, ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమై, 21వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది) పస్కా గొర్రెపిల్లను వధించి భుజించవలసిన రోజు; మరియు హెబ్రీయుల కాలగణన విధానం (నిస్సందేహంగా ఇదే ఉద్దేశ్యం కోసం దైవికముగా ఏర్పాటు చేయబడింది) ప్రభువు సిలువ వేయబడిన అదే రోజున "చివరి విందు"ను భుజించడానికి అనుమతించింది. గొర్రెపిల్ల, చేదు ఆకుకూరలు మరియు పులియని రొట్టెలతో కూడిన పస్కా విందు (సిలువ వరకు ముగియని ధర్మశాస్త్రాన్ని నెరవేరుస్తూ) సాయంత్రం 6 గంటల తర్వాత కొద్దిసేపటికే భుజించబడింది. ఆ తర్వాత, నిజమైన గొర్రెపిల్ల యొక్క శరీరానికి మరియు రక్తానికి ప్రాతినిధ్యం వహించే రొట్టె మరియు ద్రాక్షారసముతో కూడిన జ్ఞాపకార్థ విందు స్థాపన జరిగింది. ఆ తర్వాత నుండి, ఈ సందర్భం తిరిగి వచ్చినప్పుడల్లా (వార్షికంగా), ఆయన అనుచరులు అక్షరార్థమైన గొర్రెపిల్లను భుజించడానికి బదులుగా దీనిని ఆచరించాలి—నిజమైన గొర్రెపిల్లకు జ్ఞాపకార్థంగా మరియు ఆయన రక్తం ద్వారా సాధ్యమయ్యే నిజమైన జ్యేష్ఠులు గొప్పగా దాటిపోవడానికి (passing-over) గుర్తుగా దీనిని ఆచరించాలి.

నిసాన్ 16వ తేదీన ("విశ్రాంతి దినమునకు మరుసటి రోజున" లేదా 15వ తేదీన జరిగిన పస్కా పండుగకు మరుసటి రోజున – **లేవీయకాండము 23:5,6,11,15-17**) ప్రథమ ఫలములైన యవల పనను ఊపడం అనేది, "నిద్రించిన వారిలో ప్రథమ ఫలముగా" మన ప్రభువైన క్రీస్తు పునరుత్థానానికి

నీడగా ఉన్నది.★ – **1 కొరింథీయులకు 15:20**.

---

★ ఇక్కడ పరిశుద్ధ లేఖనాలలో అధ్యయనాలు, సంపుటి–2 (STUDIES IN THE SCRIPTURES, VOL. II) లో తీసుకోబడిన అభిప్రాయం యొక్క ఖచ్చితత్వానికి సాధ్యమైనంత బలమైన ధృవీకరణ ఉన్నది. – అది ఏమిటంటే, మన ప్రభువు సమాధిలో పూర్తి 24 గంటల చొప్పున మూడు రోజులు లేరు, కానీ మూడు పగళ్లు మరియు మూడు రాత్రులలోని కొన్ని భాగాలలో మాత్రమే ఉన్నారు; ఆయన మన శుక్రవారం మధ్యాహ్నానికి సమానమైన రోజున సిలువ వేయబడ్డారు, మరియు మన ఆదివారం ఉదయానికి సమానమైన రోజున పునరుత్థానమయ్యారు. నిసాన్ 14వ తేదీన ఏదో ఒక సమయంలో పస్కా గొర్రెపిల్ల చంపబడాలి మరియు 16వ తేదీన ప్రధమ ఫలముల పనను అర్పించే అల్లాడించు అర్పణ జరగాలి అనే ఈ నీడ, అందరికీ ఈ విషయాన్ని ఖరారు చేయాలి. "లేఖనాల ప్రకారం మన ప్రభువు **మూడవ దినమున** లేచెను" (**1 కొరింథీయులకు 15:4; లూకా 24:46**) అని పదేపదే చెప్పబడిన వాక్యంతో ఇది ఏకీభవిస్తుంది. ప్రథమ ఫలములకు (First–fruits) సంబంధించిన ఈ లేఖనమే మన ప్రభువు పునరుత్థాన సమయాన్ని సూచించే ఏకైక నీడగా (Type) మాకు గుర్తుంది. ఇది కాకుండా, చరిత్రలో వస్తున్న సంప్రదాయాలు మరియు ఆచారాలు కూడా గుడ్ ఫ్రైడేను ప్రభువు మరణ దినముగా, ఈస్టర్ సండేను ఆయన పునరుత్థాన దినముగా గుర్తిస్తున్నాయనేదే వాస్తవం. ఈ తేదీలను తప్పుగా చెప్పడానికి ఎవరికీ ఎటువంటి ప్రత్యేక కారణం గానీ, ఉద్దేశ్యం గానీ లేనప్పుడు, ఇంత చిన్న విషయంలో ఆ కాలం నుండి వస్తున్న ఈ చారిత్రక ఆధారాలకు మనం కొంత విలువ ఇవ్వాలి. వీటన్నిటికీ విరుద్ధంగా ఉన్నట్లు కనిపించే ఏకైక లేఖనం ఏమిటంటే, మన ప్రభువు భూమిలో మూడు పగళ్లు మరియు మూడు రాత్రులు ఉంటారని ఉన్న ప్రకటన [**మత్తయి 12:40**]; దీనికి ఇవ్వగలిగిన ఏకైక వివరణ ఏమిటంటే, ఆ వ్యక్తీకరణ ఒక సాధారణ పద్ధతిలో ఉపయోగించబడింది తప్ప ఖచ్చితమైన అర్థంలో కాదు. రాత్రులను పేర్కొనడం ద్వారా మూడవ దినము వరకు మరణ స్థితిలో ఎటువంటి విరామం లేదనే భావాన్ని స్పష్టపరచడానికే ఉద్దేశించబడింది. ఈ విధంగా అర్థం చేసుకుంటే, ఆ వ్యక్తీకరణ యొక్క అర్థం ఏమిటంటే–మూడు పగళ్లు మరియు మూడు రాత్రుల యొక్క

కొన్ని భాగాలలో మన ప్రభువు సమాధిలో ఉంటారు. ఏది ఏమైనప్పటికీ, ఆయన నిసాన్ 14వ తేదీన మరణించి, 16వ తేదీన – అనగా మూడవ రోజున– పునరుత్థానమయ్యారనడానికి తిరుగులేని ఆధారాలు ఉన్నాయి.

---

యాభైవ రోజైన పెంతెకొస్తు రోజున అర్పించబడిన రెండు అల్లాడించు రొట్టెలు, దేవుని ఎదుట సంఘాన్ని సమర్పించడాన్ని మరియు గొప్ప ప్రధాన యాజకుడి పుణ్యం ద్వారా అది అంగీకరించబడటాన్ని సూచించాయి; ఇది పెంతెకొస్తు రోజున పరిశుద్ధాత్మ అభిషేకము ద్వారా సూచించబడింది. సంఘం నిజానికి “ఒకే రొట్టె” (**1 కొరింథీయులకు 10:17**), ఆ ***రెండు*** రొట్టెలు ప్రాయశ్చిత్త దినమున (Day of Atonement) సమర్పించబడిన ***రెండు*** మేకలు దేనినైతే సూచించాయో అదే విషయాన్ని సూచిస్తున్నాయి. క్రీస్తు యేసు ద్వారా సమర్పించబడిన వారందరూ దేవునికి ఆమోదయోగ్యులే అయినప్పటికీ, సమర్పించబడిన వారందరూ అంతము వరకు నమ్మకత్వము (faithfulness) అనే స్థితికి చేరుకోలేరని ఆయనకు తెలుసునని ఇది సూచించింది. కాబట్టి, ఆ రెండు రొట్టెలు ప్రతిష్ఠించబడిన వారిలోని రెండు తరగతులను సూచించాయి–అవి లోకాన్ని జయించిన “చిన్న మంద” (Little Flock), మరియు దేవుని ప్రతిష్ఠించబడిన సేవకులలో లోకాన్ని జయించగలిగి మరియు జయించాల్సి ఉండీ అలా చేయకుండా, “ఉన్నతమైన పిలుపును” (high calling) తమదిగా చేసుకోలేకపోయిన “గొప్ప సమూహము” (Great Company).

ఎపిస్కోపాలియన్లు మరియు రోమన్ క్యాథలిక్కులలో అమలులో ఉన్న గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ సండే తేదీలను లెక్కించే పద్ధతి పైన పేర్కొన్న దానికంటే ఈ విషయంలో భిన్నంగా ఉంటుంది: వారు వసంత విషువత్తు తర్వాత వచ్చే మొదటి పౌర్ణమి తర్వాతి మొదటి ఆదివారాన్ని ఈస్టర్ సండేగా

జరుపుకుంటారు, మరియు దానికి ముందు వచ్చే శుక్రవారాన్ని గుడ్ ఫ్రైడేగా గుర్తిస్తారు. మనము గుర్తించే యూదుల పద్ధతికి బదులుగా, ఈ గణన పద్ధతి క్రీ.శ. 325లో జరిగిన నైసియా కౌన్సిల్ (Council of Nice) ద్వారా స్థాపించబడింది. అయితే, "పస్కా" (Passover) అనే పేరు చాలా కాలం వరకు ఉపయోగించబడింది (ఈస్టర్† సండే కాదు); పాపసీ (Papacy) రాజకీయ ప్రభావంలో స్థిరపడిన తర్వాత, మరియు అజ్ఞానులైన అన్యమతస్థులు ప్రభుత్వ ఆదరణ పొందుతున్న ఆ వ్యవస్థలోకి గుంపులు గుంపులుగా రావడం ప్రారంభించిన తర్వాతే, "పస్కా" అనే పేరుకు బదులుగా "ఈస్టర్" అనే పేరు మార్చబడింది. ఎందుకంటే, పస్కా జరిగే అదే సమయంలో అన్యమతస్థులు తమ ఈస్టర్ దేవత (జర్మని లో ఓస్టారా) – ***ఎస్టెరా (Estera)*** – వసంతకాల దేవత యొక్క పండుగను జరుపుకునే అలవాటును కలిగి ఉండేవారు. ఈ విధంగా, ఎక్కువ మంది అనుచరులను సంపాదించడానికి మరియు ప్రభావాన్ని పెంచుకోవడం కోసం ప్రతిష్టాత్మకమైన "మత గురువులు లేదా మతాధికారులు" (clergy) అవలంబించిన అనేక పద్ధతులలో ఇది ఒకటి.

---

† **అపొస్తలుల కార్యములు 12:4** లో "ఈస్టర్" (Easter) అనే పదాన్ని [ఒకేసారి ఆంగ్లంలో] ఉపయోగించడం ఒక తప్పుడు అనువాదం; దానిని "పస్కా" (Passover) అని అనువదించాలి [తెలుగు లో సరిగ్గా అనువదించారు]. – రివైజ్డ్ వెర్షన్ (Revised Version) చూడండి.

---

కొన్నిసార్లు యూదుల పద్ధతి మరియు రోమన్ క్యాథలిక్ పద్ధతి అనే ఈ రెండు గణన పద్ధతులు ఒకే రోజులను సూచిస్తాయి, కానీ అది తరచుగా జరగదు; అప్పుడప్పుడు వాటి ఫలితాల మధ్య దాదాపు ఒక చంద్ర మాసం లేదా ఒక నెల వ్యత్యాసం ఉంటుంది.

యూదులు ఏప్రిల్ 22వ తేదీన (అనగా ఏప్రిల్ 21వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి), నిసాన్ 15వ తేదీన ప్రారంభమయ్యే పస్కా **వారాన్ని** ఒక **"పండుగ"** గా జరుపుకుంటారు. అయితే, జ్ఞాపకార్థ విందు (Memorial Supper) ను ఆచరించే మనము ఆ పండుగ–వారాన్ని జరుపుకోము; కానీ బదులుగా, దానికి ముందు రోజైన నిసాన్ 14వ తేదీన జరుపుకుంటాము అంటే ఇది 1913వ సంవత్సరంలో, ఏప్రిల్ 20వ తేదీ సాయంత్రం ప్రారంభమవుతుంది. పస్కా గొర్రెపిల్లను చంపి భుజించవలసిన సరైన తేదీకి ఇది వార్షిక జ్ఞాపకార్థ దినం–అంటే దేవుని నిజమైన గొర్రెపిల్ల అయిన మన ప్రభువైన యేసు మరణానికి ఇది వార్షిక దినం. ఆయన బలియాగం కారణంగానే "జ్యేష్ఠులైన సంఘం" మరణం నుండి జీవంలోకి దాటి వెళ్తుంది–ఇది మొదటి పునరుత్థానంలో సంపూర్ణమవుతుంది. పస్కా పండుగ–వారానికి గల నిజం (antitype), నిజమైన ఇశ్రాయేలీయులైన జ్యేష్ఠులందరి హృదయాలలోని సంతోషమును–అందులోని ఏడు రోజులు ఆ ఆనందం మరియు రక్షణ యొక్క **పరిపూర్ణతను** లేదా సంపూర్ణతను సూచిస్తాయి.

ఈ అంశంపై అనేక ప్రశ్నలకు సాధారణ సమాధానంగా మేము ఈ గణన వివరాలను ఇచ్చాము, అంతేతప్ప ఖచ్చితమైన వార్షిక దినానికి ఏదో ఒక గొప్ప ప్రాముఖ్యత ఉన్నదనో లేదా అది ఒక బంధకమనో (bondage) కాదు. క్రీస్తు ద్వారా స్వతంత్రులుగా చేయబడిన వారిపై ఎటువంటి బంధకం (bondage) లేదని మేము గుర్తిస్తున్నాము. మన ప్రభువు, "నన్ను జ్ఞాపకము చేసికొనుటకై (అనగా, మీరు ప్రతి సంవత్సరం ఈ జ్ఞాపికను జరుపుకున్నప్పుడల్లా, **అక్షరార్థంగా**, నా జ్ఞాపకార్థంగా) దీనిని చేయుడి" అని చెప్పినప్పుడు ఆయన ఉద్దేశించినట్లుగా, ఈ జ్ఞాపకార్థ విందును దాని సరైన వార్షిక దినోత్సవం రోజున సరిగ్గా ఆచరించాలని మనము ఆశించినప్పటికీ, దీనిని ఒక విధి (duty) కంటే ఎక్కువగా ఒక ప్రత్యేక హక్కుగా (privilege)

మనము భావిస్తాము; ఒకవేళ అజ్ఞానం వల్ల లేదా అపార్థం వల్ల ఆ రోజును ఎంచుకోవడంలో మనము పొరపాటు చేసినా, ప్రభువు మన మంచి ఉద్దేశాలను అంగీకరిస్తారని, ఆ తప్పును క్షమిస్తారని మరియు ఆయన ఆశీర్వాదాన్ని అనుగ్రహిస్తారని మేము నమ్ముతున్నాము. నిజానికి, తప్పుడు బోధలు మరియు మానవ సంప్రదాయాల కారణంగా, మన ప్రభువు నిర్ణయించిన వార్షిక దినానికి బదులుగా, ఆయన మరణ జ్ఞాపకార్థాన్ని జరుపుకోవడానికి వివిధ ఇతర సమయాలను మరియు కాలాలను ఎంచుకునే ఆయన అనేకమంది పిల్లల మంచి ఉద్దేశాలను ప్రభువు గుర్తిస్తారని మరియు అంగీకరిస్తారని మేము నమ్ముతున్నాము. అదేవిధంగా, ఒక వ్యక్తి అమెరికా సంయుక్త రాష్ట్రాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని సంవత్సరానికి మూడు, నాలుగు లేదా యాభై సార్లు "జరుపుకుంటే", ఆ తేదీని మరచిపోయిన లేదా ఆ సంఘటన యొక్క వార్షిక దినముగా మరియు దానిని జరుపుకోవడానికి తగిన తేదీగా, జూలై నాలుగవ తేదీ నిర్ణయించబడిందనే విషయాన్ని తెలియక చేసినా, అతని దేశభక్తి ఉద్దేశాలను మనము సానుభూతితో అర్థం చేసుకుంటాము.

చీకటి యుగాల (rubbish of the Dark Ages) తప్పు బోధనల క్రింద, చాలా కాలం పాటు పాతిపెట్టబడిన ఇతర సత్యాల వలెనే, దీనిని కూడా దేవుడు ఇప్పుడు తన ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తున్నాడు. మరియు దేవుని వాక్యములో బయలుపరచబడిన అన్ని ఇతర విషయాల వలెనే, నిజంగా ఆయన ప్రజలైన వారందరూ ఈ విషయంలో కూడా సత్యం మరియు సరైన మార్గం కోసం ఆసక్తిగా ఉన్నారు.

## మీరు ప్రభువు మరణమును ప్రచురించుచుదురు
## YE DO SHEW FORTH THE LORD'S DEATH

“నేను మీకు అప్పగించిన దానిని ప్రభువు వలన పొందితిని. ప్రభువైన

యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దానిని విరిచి 'యిది మీ కొరకైన నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను'. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని 'యీ పాత్ర నా రక్తము వలననైన క్రొత్త నిబంధన; మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను'. మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును ప్రచురించుదురు." – **1 కొరింథీయులకు 11:24–26**.



నిష్కపటమైన మనస్సులతో (honest minds) ప్రభువు యొక్క ***మరణం*** అనే పదప్రయోగం దేనిని సూచిస్తుంది మరియు దేనిని సూచించదు అనే దాని గురించి చర్చించవలసిన అవసరం లేదు. విమోచన క్రయధనం (Ransom) అనే సిద్ధాంతం నుండి తప్పించుకోవాలనే ఆత్రుతతో, లేదా ఇంకా చెప్పాలంటే విమోచన క్రయధన సిద్ధాంతంతో ముడిపడి ఉన్న తార్కిక (logical) ముగింపుల నుండి తప్పించుకోవాలనే ఆత్రుతతో కొందరు–దీనికి

విరుద్ధంగా ఉన్న అన్ని లేఖనాలను పట్టించుకోకుండా–మన ప్రభువైన యేసుకు రెండు మరణాలు ఉన్నాయని వాదిస్తున్నారు; ఒకటి ఆయన ఈ లోకంలోకి వచ్చినప్పుడు, మరియు రెండవది కల్వరిలో. అంతేకాకుండా, కల్వరిలో "అందరి కొరకు విమోచన క్రయధనము (Ransom) గా తనను తాను సమర్పించుకున్న **మనుష్యుడైన** క్రీస్తు యేసు" మరణం, మొదటి దానితో పోలిస్తే చాలా తక్కువ ప్రాముఖ్యత కలిగినదని వారు పేర్కొంటున్నారు. "ఆయన మరణించినందున, పాపము విషయమై **ఒక్కసారే** మరణించెను" [**రోమీయులకు 6:10**] అని లేఖనాలు ప్రకటిస్తున్నాయనే వాస్తవాన్ని వారు ఇష్టపూర్వకంగా విస్మరిస్తున్నట్లు కనిపిస్తోంది; మరియు ఆ ఒక్క మరణం, అదే మన ప్రభువు లేదా ఆయన అపొస్తలులు ప్రస్తావించిన ఏకైక మరణం కల్వరిలో జరిగిన మరణమే.

అపొస్తలులు ఆయన యెరూషలేములో నెరవేర్చవలసిన మరణమును గురించి మాట్లాడారని [**లూకా 9:31**] ప్రకటిస్తున్నారు. మన విమోచకుని యొక్క ఈ ఒక్కటి మరియు ఏకైక మరణమే ఈ జ్ఞాపకార్థ చిహ్నము ద్వారా సూచించబడుతోంది–ఆయన శరీరం, అనగా ఆయన **మాంసము**, మనకోసం విరిచబడింది; మరియు దాని మహిమలలోను, దాని జీవములోను నిత్యజీవము పొందదలచిన వారందరూ పాలుపంచుకోవాలి. ఈ ముఖ్యమైన విషయంపై "ఏ మనుష్యుడును మిమ్మును ఏ విధముగాను మోసపరచనియ్యకుడి" [ **2 థెస్సలొనీకయులకు 2:3**].

అయితే, నీటి బాప్తిస్మము అనేది ముఖ్యమైన బాప్తిస్మము కాదు కాని, అది కేవలం నిజమైన దానికి సాదృశ్యమైన గుర్తు మాత్రమే; అదేవిధంగా, చిహ్నార్థమైన రొట్టె మరియు ద్రాక్షారసంలో పాలుపంచుకోవడం అనేది మరింత ముఖ్యమైన విందుకు ఒక గుర్తు మాత్రమే – అదే క్రీస్తు యొక్క పుణ్యాన్ని

(merit) మనం అన్వయించుకోవడం (appropriation), ఇది ఆయన విరువబడిన శరీరం మరియు చిందించబడిన రక్తం ద్వారా మనకు నిత్యజీవాన్ని ఖరారు చేస్తుంది. ఈ విధంగా, విశ్వాసం ద్వారా ఆయన ముగించిన బలియాగాన్ని అంగీకరిస్తూ, మరియు ఆయన నిర్దేశించిన విధంగా అదే రకమైన విశ్వాసంతో, మనుష్యుడైన క్రీస్తు యేసు కలిగి ఉండి మనకోసం మరణంలో వదిలిపెట్టిన అన్ని పుణ్యాలను (merits), పరిపూర్ణతలను మరియు హక్కులను మనకు అన్వయించుకుంటూ (appropriating), దేవుడు పరలోకం నుండి మనకు పంపిన నిత్యజీవపు రొట్టె అయిన ఆ రొట్టెను నిజంగా మన హృదయాలకు ***ఆహారముగా (feed)*** తీసుకుంటాము. ఇది నిజమైన రొట్టె, దీనిని భుజించడం ద్వారా నిత్యజీవం లభిస్తుంది. ఇదే ముఖ్యంగా, ఎవరైతే సరైన అవగాహనతో మరియు బుద్ధిపూర్వకముగా దీనిని స్వీకరిస్తారో, వారికి ఈ ***అక్షరార్థమైన రొట్టె*** దానినే సూచిస్తుంది మరియు తెలియజేస్తుంది. పాపము మరియు మరణము అనే బానిసత్వం నుండి ఆదామును మరియు అతని సంతానాన్ని విడిపించడానికి చెల్లించిన ***విమోచన క్రయధనానికి*** ఇది ఒక జ్ఞాపకార్థము.

## రొట్టె మరియు పాత్ర లేదా గిన్నె
## THE BREAD AND THE CUP

మరొక ఆలోచన: ఆ రొట్టె పులియనిది (unleavened). పులిసిన పిండి (leaven) అనేది కుళ్లిపోవడానికి లేదా క్షీణించుటకు అవకాశం ఉండే ఒక అంశం, కావున అది పాపానికి మరియు మానవజాతిలో పాపం కలిగించే క్షీణించుటకు మరియు మరణానికి ఒక నీడగా ఉంది. కాబట్టి, మన ప్రభువైన యేసు పాపము లేనివాడని, మచ్చ గానీ కళంకము గానీ లేని గొర్రెపిల్ల అని, "పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును" అని ఈ చిహ్నం ప్రకటిస్తుంది.

ఆయన ఆదాము సంతతికి చెందినవాడై ఉండి, ఇతర మనుష్యులందరి వలెనే ఒక భూసంబంధమైన తండ్రి ద్వారా సాధారణ పద్ధతిలో తన జీవాన్ని పొంది ఉంటే, ఆయన కూడా ఆదాము పాపము అనే పులిసిన పిండితో నిండి ఉండేవారు; కానీ, ఆయన జీవం నిష్కళంకముగా ఉన్నతమైన, పరలోక స్వభావం నుండి వచ్చి, భూసంబంధమైన పరిస్థితులకు ***మార్చబడింది***; అందుకే ఆయన "పరలోకము నుండి దిగి వచ్చిన ఆహారము (రొట్టె)" అని పిలవబడ్డారు (**యోహాను 6:41**). కాబట్టి, దేవుడు మనకు అనుగ్రహించిన పవిత్రమైన, పులియని, నిష్కల్మషమైన ఆహారాన్ని లేదా రొట్టెను మనం అభినందిద్దాము; కాబట్టి, మనం ఆయన సత్యాన్ని ***భుజించి***, జీర్ణించుకోవడం ద్వారా మరియు ప్రత్యేకంగా ఆయన సత్యాన్ని అంటే విశ్వాసంతో ఆయన నీతిని మనకు ***అన్వయించుకోవడం*** ద్వారా మనం ఆయనను భుజిద్దాము; మరియూ ఆయనను ***మార్గముగా*** మరియు ***జీవముగా*** మనం గుర్తిద్దాము.

అపొస్తలుడు, దైవిక ప్రత్యక్షత ద్వారా ఈ జ్ఞాపకార్థక చిహ్నములో మనకు మరియొక ***లోతైన*** అర్థాన్ని తెలియజేస్తున్నారు. ఈ రొట్టె కేవలం మన ప్రభువైన యేసును వ్యక్తిగతంగా సూచించడమే కాకుండా, మనం ఈ



విధంగా ఆయనలో పాలుపంచుకున్న లేదా భుజించిన తర్వాత (ఆయన నీతిని అన్వయించుకోవడం ద్వారా ***నీతిమంతులుగా తీర్చబడిన*** [***justified***]

తర్వాత), మనం **అర్పించుకోవటం** (***consecration***) ద్వారా ఆ ఒక్క విరచబడిన రొట్టెలో భాగంగా ఆయనతో కలిసిపోతామని మరియు లోకానికి ఆహారముగా అవుతామని ఆయన చూపిస్తున్నారు ( **1 కొరింథీయులకు 10:16**). ఇది నీతిమంతులుగా తీర్చబడిన విశ్వాసులుగా మనకు ఉన్న ప్రత్యేక హక్కును సూచిస్తుంది; అదేమిటంటే, క్రీస్తు యొక్క శ్రమలలో మరియు మరణంలో ఇప్పుడు పాలుపంచుకోవడం. భవిష్యత్తులో ఆయనతో పాటు మహిమకు వారసులము కావడానికి మరియు భూమిపై ఉన్న అన్ని కుటుంబాలను ఆశీర్వదించి, వారికి జీవాన్ని ఇచ్చే గొప్ప కార్యంలో ఆయనతో భాగస్వాములము కావడానికి ఇదే నియమము.

ఇదే ఆలోచనను అపొస్తలుడు పదేపదే మరియు వివిధ రూపాల ద్వారా వ్యక్తపరిచాడు, కానీ వాటన్నింటికంటే ఇది అత్యంత శక్తివంతమైనది; అదేమిటంటే, ఈ సువార్త యుగంలో (Gospel Age) తమ శిరస్సుతో కలిపి సంఘము (క్రీస్తు శరీరమైన సంఘము, **కొలొస్సయులకు 1:24** చూడండి) విరచబడిన "***ఒక రొట్టెగా***" ఉన్నది. మన శిరస్సుతో మనకు ఉన్న ఐక్యతను మరియు అన్యోన్యతను (fellowship) వివరించడానికి ఇది ఒక అద్భుతమైన ఉదాహరణ.



మేము ఉదాహరిస్తున్నాము: "మన మందరము ఆ **యొకటే** రొట్టెలో పాలుపుచ్చుకొనుచున్నాము; రొట్టె యొక్కటే గనుక అనేకులమైన మనము **ఒక్క** శరీరమై యున్నాము." "మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో **పాలుపుచ్చుకొనుటయే** గదా?" – **1 కొరింథీయులకు 10:16,17**.

"ద్రాక్షాఫల రసం (fruit of the vine)" మన ప్రభువు అర్పించిన బలియాగ జీవమును సూచిస్తుంది. "ఇది నా రక్తము (**మరణంలో అర్పించబడిన జీవము** నకు చిహ్నం), అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న క్రొత్త నిబంధన రక్తము." "దీనిలోనిది **మీరందరు** త్రాగుడి." – **మత్తయి 26:27,28**.

పాపము ద్వారా కోల్పోయిన ఆదాము సంతతి యొక్క జీవమునకు ప్రతిగా, ఆయన తన ప్రాణాన్ని ఒక ***విమోచన క్రయధనము* (Ransom*)*** గా అర్పించడం ద్వారానే, కొత్త నిబంధన క్రింద విశ్వాసము మరియు విధేయత ద్వారా మనుష్యులకు జీవము పొందే **హక్కు** లభిస్తుంది ( **రోమీయులకు 5:18,19**). చిందించబడిన రక్తం "అందరి కొరకు విమోచన క్రయధనము (వెల) (Ransom [price])", ఇది మన విమోచకుడైన క్రీస్తు స్వయంగా అందరి కోసం చెల్లించారు; అయితే ఆయన ఆ పాత్ర (cup) ను తన శిష్యులకు అందించి, దానిలోనిది త్రాగమని అడగడం అనేది, వారు ***ఆయన శ్రమలలో పాలుపంచుకోవాలని*** ఆయన ఇచ్చిన ఆహ్వానం. దీనినే, అపొస్తలుడైన పౌలు "క్రీస్తు శ్రమలలో కొదువైన వాటిని సంపూర్ణం చేయుట" అని వ్యక్తపరిచారు (**కొలొస్సయులకు 1:24**). విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడిన తర్వాత, మనం స్వచ్ఛందంగా ఆయన లక్ష్యం కోసం నిలబడి, క్రీస్తు శ్రమలలో పాలుపంచుకుంటే——మనం క్రీస్తు శరీరంలోని అవయవాలుగాను, అలాగే యేసు శ్రమలలో భాగస్వాములుగాను దేవునిచే ఎంచబడే అవకాశంను పొందుకుంటాము (**2 తిమోతి 2:12; అపొస్తలుల కార్యములు 9:1-5**). " మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తము (చిందించబడిన రక్తము – ***మరణము***) లో ***పాలు పుచ్చుకొనుటయే*** గదా?" (**1 కొరింథీయులకు 10:16**). మనమందరము కూడా ఆ "పాత్ర" (cup) యొక్క విలువను గ్రహించి, క్రీస్తు యొక్క శ్రమలు మరియు అవమానమనే ఆ

"పాత్ర"లో పాలుపంచుకునే అవకాశం ఇచ్చినందుకు దేవునిని స్తుతించగలిగితే ఎంత బాగుంటుంది! అటువంటి వారందరూ ఆయనతో కూడా మహిమపరచబడతారని నిశ్చయముగా నమ్మవచ్చు. – **రోమీయులకు 8:17**.



మన ప్రభువు కూడా "పాత్ర"కు (cup) ఇదే ప్రాముఖ్యతను ఆపాదించారు, అది ఆయనకు జరిగిన అవమానంలో మన భాగస్వామ్యాన్ని, ఆయన బలియాగంలో మన సహభాగాన్ని – అంటే మన మానవ స్వభావం యొక్క ***మరణాన్ని*** సూచిస్తుందని ఆయన తెలియజేశారు. ఉదాహరణకు, ఆయన సింహాసనమునందు రాబోయే మహిమ గురించి ఇద్దరు శిష్యులు అడిగినప్పుడు, ఆయన వారికి ఇలా ప్రత్యుత్తరమిచ్చారు: " మీరు ఏమి అడుగుచున్నారో అది మీకు తెలియదు. ***నేను త్రాగబోవు గిన్నెలోనిది*** మీరు త్రాగగలరా?" వారందరూ హృదయపూర్వకంగా ఒప్పుకున్నప్పుడు, ఆయన ఇలా ప్రత్యుత్తరమిచ్చారు: "మీరు నిశ్చయముగా నా గిన్నెలోనిది త్రాగుదురు." ద్రాక్షారసం అనేది రక్తం వచ్చే వరకు ద్రాక్షాఫలాలను నలిపివేయడాన్ని

(crushing) మాత్రమే కాకుండా, ఆ తర్వాత కలిగే ఉపశమనాన్ని లేదా ఉల్లాసాన్ని (refreshment) కూడా సూచిస్తుంది; కాబట్టి, ఇప్పుడు "క్రీస్తు శ్రమలలో" పాలుపంచుకుంటున్న మనము, త్వరలోనే – అంటే మనం ఆయనతో కలిసి దేవుని రాజ్యంలో **క్రొత్త** ద్రాక్షారసాన్ని త్రాగినప్పుడు – ఆయన మహిమలో, ఘనతలో మరియు అమరత్వంలో కూడా పాలుపంచుకుంటాము.

## "ఆయన వచ్చు వరకు"
## "TILL HE COME"

ఈ వాక్యం యొక్క పూర్తి ప్రాముఖ్యత ఏమిటి?

జ్ఞాపకార్థ రాత్రి భోజనాన్ని ఏర్పాటు చేసిన మన ప్రభువు దాని ఆచరణపై ఎటువంటి పరిమితిని విధించనందున, అపొస్తలుడు ఉపయోగించిన ఈ వాక్యం మన విమోచన క్రయధన బలి అయిన మన ప్రభువైన యేసు మరణాన్ని మరియు ఆయనతో కలిసి బలిగా అర్పించబడడానికి మనకున్న సమర్పణను జ్ఞాపకం చేసుకోవడానికి తగిన సమయాన్ని పరిమితం చేస్తున్నట్లుగా అర్థం చేసుకోకూడదు. అంతకంటే ఎక్కువగా, ఆయన దీనిని కొన్ని సంవత్సరాల పాటు ఉండే పరిమిత ఏర్పాటుగా పరిగణించకూడదని, ప్రభువు యొక్క రెండవ రాకడ వరకు దీనిని నిరంతరం ఆచరించాలని చూపిస్తున్నారు. మన ప్రభువు యొక్క రెండవ రాకడను దృష్టిలో ఉంచుకుని దాని గురించి మాట్లాడుతూ, అపొస్తలుడు తన మాటలలో, లోకాన్ని పరిపాలించడానికి మరియు ఆశీర్వదించడానికి క్రీస్తుతో పాటు ఆయన సంఘము లేదా రాజ్యము సమకూర్చబడటాన్ని మరియు హెచ్చించబడటాన్ని కూడా చేర్చారు. ఒకదానిపై ఒకటి ఆధారపడి, దగ్గరగా గుర్తించబడిన విషయాలను మాట్లాడటానికి ఇది ఇప్పటికీ ఒక సాధారణమైన మరియు సరైన పద్ధతి. శిరస్సు మరియు శరీరముగా ఉన్న క్రీస్తు, లోకాన్ని శక్తితో మరియు గొప్ప మహిమతో

పరిపాలించడానికి **వస్తున్నాడు**. మొదట ప్రభువు లేదా శిరస్సు యొక్క రాకడ (presence) అవసరం; ఆ తర్వాత ఆయన శరీరంలోని నిద్రిస్తున్న సభ్యుల మార్పు, సజీవంగా ఉన్న అవయవాల శోధన (sifting), మరియు వారు క్రమంగా ఆయన వద్దకు చేరుకోవడం జరుగుతుంది.

రాజు తన గొప్ప శక్తిని ఉపయోగించడం ప్రారంభించిన 1878వ సంవత్సరం (**ప్రకటన 11:17**) నుండి ఆ రాజ్యం ***ప్రారంభమైనట్లుగా*** పరిగణించబడినప్పటికీ, రాజ్యము యొక్క చివరి అవయవం మార్పు చెందే వరకు లేదా మహిమపరచబడే వరకు–అనగా ఆ **రొట్టె** విరవబడటం, శిరస్సు మరియు శరీరముగా ఉన్న క్రీస్తు ప్రక్రియ పూర్తి అయ్యే వరకు– అది పూర్తి అర్థంలో "***స్థాపించబడదు***." ఒక అవయవం శ్రమ పడుతున్నంత కాలం, ఆ శరీరము శ్రమ పడుతూనే ఉంటుంది; ఒక అవయవం మహిమపరచబడకుండా ఉన్నంత కాలం, ఆ రాజ్యము పూర్తి శక్తిలోకి మరియు అధికారంలోకి వచ్చినట్లు కాదు.

అపొస్తలుడు, " మీరు ఈ [పస్కా] రొట్టెను తిని, ఈ పాత్రలోనిది త్రాగునప్పుడెల్లా ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును [మీ నిరీక్షణగా మరియు నమ్మకంగా] ప్రచురించుదురు" అని చెప్పినప్పుడు, ఆయన ఉద్దేశం స్పష్టంగా క్రీస్తు రాకడను గురించి మాత్రమే కాదు, ***ఆయన సంఘము లేదా రాజ్యము యొక్క సంపూర్ణ హెచ్చించబడటాన్ని కూడా కలిపి*** చెప్పినట్లు కనిపిస్తుంది. రాజ్య మహిమయే ఈ చిహ్నం యొక్క ***ముగింపు*** అనే అదే ఆలోచనను, ప్రభువు ఈ జ్ఞాపకార్థ ఆచరణను ఏర్పాటు చేసిన సందర్భంలో పలికిన ఆయన స్వంత మాటల నుండి గ్రహించవచ్చు – "నా తండ్రి రాజ్యములో మీతో కూడ నేను ఈ ద్రాక్షారసమును క్రొత్తదిగా త్రాగు దినము వరకు, ఇకను దీనిని త్రాగనని మీతో చెప్పుచున్నాననెను."–**మత్తయి 26:29**.

"నిశ్చయముగా, మన ప్రభువు మరణమే విమోచన క్రయధన వెల (Ransom-Price) అని నమ్మువారు దానిని ఒప్పుకొని- మన నిరీక్షణలన్నిటికీ అదే పునాది అని ***ప్రకటించుట***-ఎప్పుడైనా సరైనది మరియు శ్రేయస్కరమైనది. అయితే, దేవుని వాక్యములోని ఈ ప్రాథమిక సిద్ధాంతము దూషింపబడుతూ మరియు తప్పుగా వివరింపబడుతున్న ఈ సమయంలోనే దానిని మరింత ధైర్యంగా ప్రకటించడం అవసరం."

## విశేషాధికారాన్ని గుర్తించడం లేదా అభినందించడం
## APPRECIATING THE PRIVILEGE



ఏ కారణం చేతనైనా, ఎవరూ ఈ వార్షిక ప్రత్యేక హక్కును నిర్లక్ష్యం చేయవద్దని మేము వేడుకుంటున్నాము. దీని ఆచరణలో ఒక ప్రత్యేకమైన ఆశీర్వాదం ఉన్నది. ఒకవేళ మీరు నిరుత్సాహపడినట్లయితే, ఆ విరిచబడిన రొట్టెలో పాలుపంచుకోండి; మీరు నీతిమంతులుగా తీర్చబడటం (justification) గురించి ఒక నూతన అవగాహనను, మరియు ఆ ఒక్క రొట్టెలో- అనగా ఆయన సంఘము అయిన శరీరములోని అవయవాలుగా- ఆయనతో పాటు విరిచబడటానికి ( బలి ఇవ్వబడటానికి) మీరు చేసుకున్న సమర్పణ (consecration) పట్ల ఒక నూతన కృతజ్ఞతా భావాన్ని దయ చేయమని ప్రభువును అడగండి.

మనం ఈ జ్ఞాపకార్థ ఆచరణను (Memorial) ఈ విధంగా అంగీకరించి, అభినందించకపోతే, అది అర్థరహితం లేదా అంతకంటే

దారుణమైనది అవుతుందని మర్చిపోవద్దు. అయితే పాపాలు గానీ, ఆత్మీయ చల్లదనం గానీ, లేదా అయోగ్యులమనే భావన గానీ – ఏదీ మనల్ని అడ్డుకోనివ్వకూడదు. ప్రభువు వద్దకు వెళ్లి మీ లోపాలన్నింటినీ నిష్కపటంగా ఒప్పుకోండి. మీ సహోదరుల వద్దకు లేదా మీరు ఎవరికైతే అన్యాయం చేశారో వారి వద్దకు వెళ్లండి – వారు మీ పట్ల చేసిన తప్పులను ఒప్పుకున్నా లేకపోయినా, మీరు మాత్రం మీ లోపాలను పూర్తిగా ఒప్పుకోండి. ప్రభువుతో మీ సంబంధాన్ని సరిదిద్దుకోండి, మరియు సాధ్యమైనంత వరకు ప్రతి మనిషితోను సమాధానపడండి, ఆపై భుజించండి — అవును, ఇప్పుడు లేదా భవిష్యత్తులో రాబోయే "తగిన సమయమందు" (due time) అంగీకరించే వారందరి కోసం ప్రభువు చేసిన ఆ సమృద్ధియైన ఏర్పాటును ఆస్వాదించండి.

యూదులకు ఇవ్వబడిన పస్కా నీడలో అటువంటి హృదయ పరిశీలన మరియు శుద్ధీకరణ చూపబడినట్లుగా మనం గుర్తుచేసుకుందాము. వారు తమ పస్కా గొర్రెపిల్లను తినడానికి సమకూడకముందే, పులిసినది (leaven) లేదా కుళ్ళిపోయినది (putrefaction), ఎముకలు, రొట్టె ముక్కలు ఇలాంటివేవైనా ఉన్నాయేమోనని తమ నివాసాలలోని ప్రతిచోటా వెతికారు. వీటన్నింటినీ కాల్చివేశారు – నాశనం చేశారు. అలాగే మనం కూడా దానికి నిజాన్ని (antitype) నెరవేర్చాలి, మరియు కోపము, క్రోధము, ద్వేషము, కలహము అనే "పాతదైన పులిసిన పిండిని" (old leaven) తీసివేయాలి. – **1 కొరింథీయులకు 5:7,8**.

కానీ, ఈ రకమైన పాపపు పులిసిన పిండిని (leaven of sin) పూర్తిగా కాల్చివేస్తే తప్ప అది తొలగిపోదని గుర్తుంచుకోండి; మరియు కేవలం ప్రేమ మాత్రమే దానిని కాల్చివేయగలదు — అది పరలోకపు ప్రేమ, దేవుని ప్రేమ. మన హృదయాలలో ఆ ప్రేమ కుమ్మరించబడితే, అది దానికి విరుద్ధమైన స్వభావం

కలిగిన ప్రతిదానిని– అనగా అసూయ, ద్వేషము, చెడ్డ మాటలు మొదలైనవాటిని– దహించివేస్తుంది. అపొస్తలుడు ప్రేరేపించినట్లుగా, వీటన్నింటినీ విసర్జించి, క్రీస్తును ధరించుకోండి మరియు ఆయన ఆత్మతో నింపబడండి. నిరుత్సాహపడకండి. కానీ, ఆ పాఠాన్ని నేర్చుకుని, కొత్త తీర్మానాలతో మరియు ప్రభువు సహాయం లేకుండా మీరు ఎప్పటికీ ఆ బహుమానాన్ని పొందలేరనే వాస్తవం పట్ల మరింత కృతజ్ఞతతో మళ్ళీ ప్రారంభించండి. ఆయనకు మనకంటే ఇది బాగా తెలుసు, అందుకే "నేను లేక మీరు ఏమియు చేయలేరు" అని ఆయన సెలవిచ్చారు. మన అవసరాన్ని బట్టే తండ్రి మన కోసం ఈ విధంగా ఏర్పాటు చేశారు. "ధైర్యముగా ఉండుడి!" అనేది "జయించువారు" అని పిలువబడే తరగతిలో ఉండాలని ఆశపడే మరియు పోరాడే వారందరికీ మన ప్రభువు ఇస్తున్న మాట.

## మీ విరోధియైన అపవాది

## YOUR ADVERSARY THE DEVIL

సంవత్సరంలోని ఈ కాలంలో శోధనలు ప్రత్యేకంగా అనుమతించబడినట్లు అనిపిస్తుంది. "చేదు వేర్లు" (Roots of bitterness) ఎల్లప్పుడూ మొలకెత్తి పెరుగుతున్నట్లు కనిపిస్తాయి, కానీ ఈ కాలంలో పదిరెట్లు ఎక్కువ బలంతో పెరుగుతాయి. మన శిష్యత్వానికి అంతిమ పరీక్ష జ్ఞానము కాదు, ప్రేమే అని మనం గుర్తుంచుకుందాం. " మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు ఒక క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను." అపొస్తలులకు ఒకరిపై ఒకరికి తగినంత ప్రేమ లేకపోవడం వల్లే, పరలోక రాజ్యంలో ఎవరు గొప్ప అనే విషయంలో వారు వాదించుకున్నారు, మరియు ఒకరికొకరు తగ్గించుకోకూడదని వారు ఎంతగా నిశ్చయించుకున్నారంటే, వారు మన ప్రభువు పాదాలను కడగడాన్ని కూడా నిర్లక్ష్యం చేశారు; తద్వారా అతి తక్కువ

పనులలో సైతం అందరికీ సేవకుడిగా ఉండే అవకాశాన్ని ఆయన [ప్రభువు] కు ఇచ్చారు. వారిలోని ఈ తప్పుడు స్వభావమే – అంటే ప్రభువు యొక్క ఆత్మ లేకపోవడమే – వారిని అపవాది శక్తికి లొంగిపోయేలా చేసింది, మరియు ఇస్కారియోతు యూదా ప్రభువును అప్పగించడానికి, పేతురు ప్రభువు యొక్క అభిషిక్తుడిని ఎరుగనని చెప్పడానికి దారితీసింది.

కావున, మనం శోధనలో పడకుండునట్లు, మనల్ని మనం జాగ్రత్తగా చూసుకుందాం, మెలకువగా ఉండి ప్రార్థిద్దాం మరియు ఎంతో దీనమనస్సుతో, ఎంతో ప్రేమతో ఉందాం. బహుశా ఆ సమయం [ప్రభువు శిలువ మరణానికి ముందు రాత్రి నుండి అవ్వచ్చు] నుండి ఇప్పటి వరకు, మన గొప్ప విరోధి యేసు అనుచరులకు హాని చేయడానికి, లేదా వారిని వలలో చిక్కించుకోవడానికి లేదా అభ్యంతరపరచడానికి ఇప్పుడు ఉన్నంత చురుకుగా ఎప్పుడూ లేదు.

మన పాపములకు మాత్రమే కాకుండా, సర్వలోకము యొక్క పాపములకు ప్రాయశ్చిత్తముగా (**తృప్తి** గా ***satisfaction***) ఆయన అమూల్యమైన రక్తము (ఆయన బలి ఇవ్వబడిన జీవము) నందు విశ్వాసముతో కూడిన నిశ్చయతను గట్టిగా పట్టుకున్న వారందరూ, ఈ గొప్ప సత్యాన్ని ఒప్పుకోవడంలో మునుపటికంటే ఎక్కువ ఆసక్తిని మరియు ఉత్సాహాన్ని కలిగి ఉందాం; "ఎందుకంటే ***మన పస్కా*** పశువు (బలి) అగు క్రీస్తు వధింపబడెను; కావున మనం పండుగను ఆచరిద్దాం." నామకార్థపు జ్యేష్ఠులలో ఎవరూ కూడా మహిమలోని జ్యేష్ఠుల సంఘము (Church of the First-born) లో సభ్యులుగా దాటిపోబడరు; ఈ రాత్రి కాలంలో, గొర్రెపిల్ల రక్తము క్రింద నిలిచి ఉండి, లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల యొక్క పుణ్యఫలములలో పాలుపంచుకునే వారు తప్ప, మరెవరూ నీడ (type) లో చూపబడినట్లుగా రక్షించబడరు.

# ఎవరు పాలుపంచుకోవచ్చు?

## WHO MAY PARTAKE?

ప్రభువు రాత్రి భోజనం అనేది లోకము కోసం కాదు, కేవలం నామకార్థపు విశ్వాసుల కోసం కూడా కాదు; ఇది కేవలం (1) క్రీస్తును తమ విమోచకునిగా మరియు పాపపరిహార్థకునిగా అంగీకరించి, (2) ఆయనకు మరియు ఆయన సేవకు ప్రతిష్ఠించబడినవారు (consecrated). అయితే ఎవరు పాలుపంచుకోవచ్చు మరియు ఎవరు పాలుపంచుకోకూడదు అని ***నిర్ణయించే అధికారం*** (***decide***) మనకు గాని – ఏ మనిషికి లేదా ఏ సమూహానికి కూడా లేదు. "గిన్నె" లో మరియు "రొట్టె" లో పాలుపంచుకోవడానికి ఉండవలసిన సరైన అర్హతలు ఏమిటో ప్రభువు వాక్యము నుండి ఎత్తి చూపడమే మన బాధ్యత; ఆపై అపొస్తలుడు చెప్పినట్లుగా, ప్రతి మనిషి ***తనను తాను పరీక్షించుకోవాలి***, ఆ తర్వాత, అతడు యోగ్యుడని భావిస్తే పాలుపంచుకోవాలి. – **1 కొరింథీయులకు 11:28**.

ప్రస్తుతం దేవుని ప్రజలు చీకటి యుగాల (Dark Ages) పొరపాట్ల నుండి బయటపడుతున్నారు, కాబట్టి, ఈ జ్ఞాపకార్థ ఆచరణను ఇప్పుడు మరింత స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు; తద్వారా ఒకరు తనను తాను పరీక్షించుకోవడం లేదా విమర్శించుకోవడం మునుపటి కంటే మరింత లోతుగా చేయవచ్చు. ప్రతి ఒక్కరూ తమను తాము ఇలా ప్రశ్నించుకోవాలి: –

(1) మానవ కుటుంబంలో ఒక సభ్యునిగా, ఆదికాలపు పాపం కారణంగా అందరిపైకి వచ్చిన ఆ మరణ శిక్షావిధికి నేను కూడా పాత్రుడనని బైబిలు బోధనను నేను నమ్ముతున్నానా?

(2) పాపం మరియు మరణం ద్వారా కలిగిన ఆ శిక్షావిధి నుండి

తప్పించుకోవడానికి నాకు ఉన్న ఏకైక నిరీక్షణ, నా ప్రభువైన క్రీస్తు యేసు అనే మనుష్యుని విమోచన క్రయధన బలి (Ransom-Sacrifice) ద్వారానేనని నేను నమ్ముతున్నానా?

( 3 ) ఆయన తనను తాను- అనగా తన మాంసమును మరియు రక్తమును, తన మానవత్వమును-నా విమోచన క్రయధన వెలగా (Ransom-Price) ఇచ్చి, తన ప్రాణమును మరణమునకు ధారపోసి, మన పక్షమున తన ప్రాణమును పాపపరిహారార్థ బలిగా (Sin-Offering) అర్పించారని నేను నమ్ముతున్నానా? (**యెషయా 53:10,12**)

(4) ఆయన బాప్తిస్మం పొందినప్పుడు యొర్దాను నది వద్ద చేసిన మరణ సమర్పణ (consecration to death), మానవాళి కోసం ఆయనను ఆయన బలి ఇచ్చుకోవడం ద్వారా నెరవేరిందని నేను గ్రహిస్తున్నానా? ఆ బలి అక్కడ ప్రారంభమై, ఆయన సిలువపై మరణించినప్పుడు ముగించబడిందని నేను నమ్ముతున్నానా?

(5) ఆయన ధర్మశాస్త్రమునకు విధేయత చూపడం ద్వారా పొందిన హక్కులు (నిత్యజీవపు హక్కు మరియు భూమిపై ఆధిపత్యం), అదే బలి ద్వారా పడిపోయిన, మరణిస్తున్న మానవజాతికి-అనగా నూతన నిబంధన యొక్క పరిస్థితుల ప్రకారం ఆ ఆశీర్వాదాలను చివరిగా అంగీకరించే వారందరికీ-ఆయన వారసత్వంగా ఇచ్చారని నేను గ్రహిస్తున్నానా?

(6) ఈ విధంగా, బలిగా అర్పించబడిన ఆయన మాంసము మరియు రక్తము, వీటి ద్వారా **వారికి** లేదా మనకు వచ్చిన ఆశీర్వాదాలు మరియు కృపలను అవి సూచిస్తున్నాయని నేను అర్థం చేసుకుంటున్నానా?

(7) ఆయన మాంసము మరియు రక్తమునకు చిహ్నాలుగా ఉన్న రొట్టె

మరియు ద్రాక్షారసమును పుచ్చుకోవడం అనేది, నా ప్రభువు యొక్క మాంసము మరియు రక్తము నా కోసం మరియు అందరి కోసం కొనుగోలు చేసిన ఆ కృపావరాలను మరియు ఆశీర్వాదాలను నేను అంగీకరిస్తున్నాను అని సూచిస్తుందని నేను గ్రహిస్తున్నానా?

(8) ఈ విధంగా, జ్ఞాపకార్థం చేయబడిన ఆ ***విమోచన క్రయధనాన్ని*** నేను హృదయపూర్వకముగా అంగీకరిస్తున్నట్లయితే, ఆ విమోచన క్రయధనమునందలి విశ్వాసము ద్వారా నీతిమంతుడిగా తీర్చబడిన నా సమస్తమును – అనగా ***నా*** మాంసమును మరియు రక్తమును – ఆయనతో కూడా విరవబడటానికి, ఆయనతో కూడా శ్రమపడటానికి మరియు ఆయనతో కూడా మరణించడానికి నేను ప్రభువుకు ప్రతిష్ఠించుకుంటున్నానా?

మనం ఈ ప్రశ్నలకు సానుకూలంగా సమాధానం చెప్పగలిగితే, మనం ప్రభువు శరీరాన్ని స్పష్టంగా లేదా పూర్తిగా వివేచిస్తున్నామని, ఆయన పుణ్యప్రదమైన బలికి విలువనిస్తున్నామని అర్థం; కాబట్టి, మనం పాలుపంచుకోవచ్చు – ***పాలుపంచుకోవాలి కూడా*** – “దీనిలోనిది ***మీరందరును*** పుచ్చుకొనుడి.”

పాపము మరియు పాపుల నిమిత్తం ఒక విమోచన క్రయధనము అవసరమని మరియు అది ఇవ్వబడిందని ఎవరైతే నిరాకరిస్తారో, క్రీస్తు పుణ్యమునందు తాము పాలుపంచుకోవాల్సిన అవసరం లేదని ఎవరైతే భావిస్తారో, ఒకరి పుణ్యము మరొకరికి ఆపాదించబడదని ఎవరైతే అంటారో, క్రీస్తు నీతి అనే పెండ్లి వస్త్రాన్ని విసర్జించి తమ స్వనీతి అనే మురికి గుడ్డలలోనే “సంతోషంగా” మరియు “స్వతంత్రంగా” ఉన్నామని ఎవరైతే భావిస్తారో, మరియు **ఒకప్పుడు తాము** దేని ద్వారా పరిశుద్ధపరచబడ్డారో ఆ అమూల్యమైన రక్తాన్ని ఇప్పుడు పరిశుద్ధమైనది కాదని లేదా ఒక సాధారణమైన విషయమని

ఎవరైతే ఎంచుతారో – అలాంటి వారు తాము ఇక ఎంతమాత్రం నమ్మని దానిని జ్ఞాపకార్థం చేసుకోవడానికి దూరంగా ఉండాలని మేము సలహా ఇస్తున్నాము; ఎందుకంటే వారు తమ అవిశ్వాసానికి కేవలం వేషధారణను జోడించిన వారవుతారు. అటువంటి వారు ఇందులో పాలుపంచుకోవడం అంటే, తమకు తాము మరియు వారి విమోచన క్రయధన రహిత సిద్ధాంతాలకు మరింత శిక్షావిధిని తెచ్చుకోవడమే.

## దేవుని వాక్యము, సత్యము

## THE WORD OF GOD, THE TRUTH

అయితే, దీనికంటే ఉత్తమమైనది ఏమిటంటే, ఆ గొప్ప విరోధి ద్వారా వివిధ మార్గాలలో ప్రచారం చేయబడిన తప్పుడు వాదనల వల్ల ఈ పొరపాటులో చిక్కుకున్న వారందరికీ మేము ఇచ్చే సలహా ఏమనగా: వ్యర్థమైన మానవ తత్వశాస్త్రాలన్నింటినీ తిరస్కరించి, దేవుని సరళమైన వాక్యాన్ని, అందులో పేర్కొనబడిన సత్యాలను మరలా స్వీకరించండి – అంటే అందరూ పడిపోయిన వారని, మరియు దైవిక నియమము మరియు తీర్పుకు అనుగుణంగా మన సమాధానము మరియు పునరుద్ధరణ కోసం తెరిచి ఉన్న ఏకైక మార్గం మన పాపముల నిమిత్తం పూర్తి మరియు ఖచ్చితమైన సరిసమానమైన వెల లేదా విమోచన క్రయధనమును (Ransom) చెల్లించడం మాత్రమేనని; ఆ మార్గం ద్వారా తప్ప మరే విధంగానూ, ఆయన నీతిమంతుడిగా ఉంటూనే పాపులను నీతిమంతులుగా తీర్చలేరని గ్రహించండి. మన ప్రభువైన యేసు, దేవుని గొర్రెపిల్లగా, మన పాపముల నిమిత్తం పూర్తి శిక్షను ఆ మ్రాను [సిలువ] పై తన స్వశరీరమందు మోశారని – ఆయన అందరి కోసం పూర్తి విమోచన క్రయధనమును (Ransom) ఇచ్చారని వారు గుర్తించుదురు గాక.

ఈ తత్వశాస్త్రం [మనిషిది కాదు] చాలా సరళంగా ఉంది, ఒకవేళ

కొందరు దానిని గ్రహించలేకపోయినప్పటికీ, కనీసం దేవుడు ఈ విధంగా సెలవిస్తున్నాడనే వాస్తవాన్ని గ్రహించి, వారు ప్రభువు వైపు తిరుగుదురు గాక, అప్పుడు ఆయన వారిని సమృద్ధిగా క్షమించును. ఆత్మ యొక్క నడిపింపును మరియు కన్నులకు కాటుకను లేదా అభిషేకమును వారు అడుగుదురు గాక; తద్వారా వారు పరిశుద్ధులందరితో కలిసి, క్రీస్తు నందు మన దేవుని కృప అంతటికీ పునాదియైన దీనిని [ఈ సత్యాన్ని] గ్రహించగలుగుతారు. ఈ విధంగా, విరవబడిన శరీరమును మరియు చిందించబడిన రక్తమును సత్యముగా అంగీకరిస్తూ – ఆ బలి తమ పాపముల కోసమేనని, మరియు చిందించబడిన ఆ రక్తము (ఇవ్వబడిన జీవము) అందరి క్షమాపణను ముద్రిస్తుందని లేదా స్థిరపరుస్తుందని గ్రహిస్తూ – చరిత్రలోనే అత్యంత గొప్పదైన ఆ కార్యమును, అనగా మన పాపముల నిమిత్తం దేవుని ప్రియకుమారుని **అమూల్యమైన** రక్తము చిందించబడటాన్ని, ఆయన అమూల్యమైన జీవము బలిగా ఇవ్వబడటాన్ని వారు జ్ఞాపకార్థం చేసుకొందురు గాక. ఏదేమైనప్పటికీ, " ప్రోక్షణ లేదా చిలకరించబడిన రక్తము" క్రింద నుండి ఎవరైతే ***బుద్ధిపూర్వకముగా*** (***wilfully***) మరియు ***తెలిసి తెలిసి*** (***knowingly***) వెలుపలికి వెళ్ళిపోయారో, వారిని మార్గము, సత్యము మరియు జీవము వైపుకు మళ్ళించడంలో ఈ మాటలు లేదా మరే ఇతర మాటలు విజయవంతం కావని దేవుని వాక్యము ద్వారా మనకు తెలుసు. వారి విషయంలో ఎటువంటి ***దాటిపోవుట*** (***pass-over***) ఉండదు. "మారుమనస్సు పొందునట్లు అట్టి వారిని మరల నూతనపరచుట అసాధ్యము" (**హెబ్రీయులకు 6:4-10; 10:26-30**). ప్రేమపూర్వకమైన ఈ హెచ్చరికలు మరియు దైవప్రేరణతో వ్రాయబడిన వాక్యమునకు సంబంధించిన ఈ నమ్మకమైన సూచనలు కూడా – ప్రభువును మరియు సత్యాన్ని సేవించాలనే మన నిజమైన ఉద్దేశముగా కాకుండా, ద్వేషము, క్రోధము, అసూయ మరియు

ఇతర చెడు భావాలుగా మనపై ఆరోపించబడతాయి – ముఖ్యంగా **తెలియక** (***unwittingly***) అభ్యంతరపడుతున్న సహోదరులు లేదా సహోదరీమణులను కాపాడాలనే మన కోరికను వారు అర్థం చేసుకోరని మనకు బాగా తెలుసు.

గతంలో అనేకులు విమోచన క్రయధనం (Ransom) యొక్క **తత్వశాస్త్రాన్ని** పూర్తిగా అర్థం చేసుకోకుండానే ప్రభువు శరీరం మరియు రక్తమునకు చిహ్నాలైన వాటిలో పాలుపంచుకున్నారు; అయినప్పటికీ, మన విమోచకుని మరణం మనల్ని మన దోషం నుండి శుద్ధి చేసిందని మరియు దాని శిక్ష నుండి మనకు ఉపశమనం కలిగించిందనే **వాస్తవాన్ని** భక్తిపూర్వకమైన మెప్పుదలతో (reverent) వారు అంగీకరించారు. సత్యంతో ముడిపడి ఉన్న తీవ్రమైన పొరపాట్ల కారణంగా, వారు దాని సరళమైన తత్వశాస్త్రాన్ని ఇప్పుడు మనలో అనేకులు గ్రహిస్తున్నట్లుగా గ్రహించలేకపోయినప్పటికీ, వారు ఈ జ్ఞాపకార్థ ఆచరణ (Memorial) యొక్క నిజమైన ప్రాముఖ్యతను వివేచించారు.

## బాప్తిస్మం పొందిన వారు మాత్రమే
## ONLY THE BAPTIZED

అయితే, బహుశా ఎవరో ఒక బాప్టిస్ట్ (Baptist) సహోదరుడు ఇలా అనవచ్చు: ఈ జ్ఞాపకార్థ భోజనంలో (Memorial Supper) పాలుపంచుకోవడానికి అవసరమైన అర్హతగా మీరు **బాప్తిస్మము** గురించి ప్రస్తావించడం మర్చిపోయారు.

లేదు, మేము బాప్తిస్మాన్ని మర్చిపోలేదు. బాప్తిస్మం అవసరమనే విషయంలో మేము మీతో ఏకీభవిస్తున్నాము – ఈ జ్ఞాపకార్థ భోజనం

(Memorial Supper) కేవలం ***సంఘము*** (***the*** church) కోసమే; మరియు ఒకరు ***ఆ సంఘానికి*** (***the*** church) చెందినవారు కావడానికి ముందు బాప్తిస్మం అవసరమే. అయితే ***సంఘము*** (***the*** church) అంటే ఏమిటి అనే విషయంలో మేము మీతో విభేదిస్తున్నాము. బాప్తిస్ట్ చర్చి అనేది ***ఆ సంఘము*** (***the*** church) కాదని మేము నమ్ముతున్నాము. పడిపోయిన మనుష్యులచే నిర్మించబడి మరియు పరిపాలించబడుతున్న ఇతర అన్ని చర్చీల వలెనే, బాప్తిస్ట్ చర్చిలో కూడా "గోధుమలతో" పాటు "గురుగులు" (tares) కూడా ఉన్నాయి; కానీ ***ఆ సంఘము*** (***the*** church – నిజమైన సంఘము) కేవలం గోధుమలను మాత్రమే కలిగి ఉంటుంది. క్రైస్తవ మతంలోని ఏ శాఖ కూడా తన శాఖలోనే "గోధుమలు" **అన్నీ** ఉన్నాయని మరియు అందులో ***ఎటువంటి*** " గురుగులు" లేవని ఖచ్చితంగా దాఖలా చేయలేదు. అయితే "పరలోకమందు వ్రాయబడియున్న పేర్లు గల" ***ఆ సంఘము*** (***the*** church), ***"గోధుమల" నన్నిటినీ కలిగి ఉండి***, తన పట్టికలో ఒక్క "గురుగు"ను కూడా కలిగి ఉండదు. ఇది మన ప్రభువు స్థాపించిన ***ఒకే ఒక్క*** సంఘము, మరియు ఎన్నుకోబడిన వారందరూ (the Elect) దీనిలో తప్పనిసరిగా సభ్యులు కావాలి – అనగా దాటిపోబడిన సంఘము – " పరలోకమందు వ్రాయబడియున్న పేర్లు గల జ్యేష్ఠుల సంఘము." – **హెబ్రీయులకు 12:23**.

బాప్తిస్మమునకు సంబంధించి మీరు చేస్తున్న వాదనను కూడా మేము అంగీకరించలేము. లేఖనానుసారమైన దృక్పథం మీకంటే ఇంకా ఎక్కువ ప్రత్యేకమైనది (exclusive). "జ్యేష్ఠుల సంఘము"లో సభ్యులుగా ఉండటానికి ఏమాత్రం యోగ్యులు కాని కొందరు మీ బాప్తిస్ట్ చర్చి సభ్యత్వంలో ఉన్నారు. వారు **మీరు** విధించిన నీటి బాప్తిస్మము అనే పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు, కానీ పరలోకమందు పేర్లు వ్రాయబడియున్న ఆ సంఘములోని సభ్యులందరికీ

అవసరమైన గొప్ప బాప్తిస్మము అనే పరీక్షలో వారు ఉత్తీర్ణులు కాలేదు. నిజమైన బాప్తిస్మము అనగా క్రీస్తు ***మరణములోనికి*** బాప్తిస్మము పొందడం లేదా మునగడం ద్వారా క్రీస్తు శరీరమైన – **ఆ సంఘములోనికి** (***the*** church)– బాప్తిస్మము పొందడం, మరియు దాని నుండి ఆయన పోలికలో పునరుత్థానం కావడం. నీటిలో మునిగే బాప్తిస్మము అనేది మానవ చిత్తాన్ని క్రీస్తు చిత్తంలో లీనమవడమనే వాస్తవానికి ఒక అందమైన **చిహ్నము**, మరణము వరకు చేసే పూర్తి బలికి అది ఒక చక్కని ***ఉదాహరణ***; అయితే అది కేవలం ఒక దృష్టాంతము లేదా చిహ్నము మాత్రమే – ఈ మాదిరిగానే, ప్రభువు రాత్రి భోజనంలోని రొట్టె మరియు ద్రాక్షారసము మనం తినవలసిన మన ప్రభువు బలికి సంబంధించిన నిజమైన జీవమిచ్చే అంశాలు కావు, కేవలం వాటి చిహ్నాలు మాత్రమే.

కాబట్టి, ***సంఘము*** (***the*** church) అనగా ***మునిగిన వారు*** తప్ప మిగిలిన వారు ఈ ప్రభువు రాత్రి భోజనంలో పాలుపంచుకోకూడదనే విషయంలో మేము ఏకీభవిస్తున్నాము; అయితే ఎవరి చిత్తములైతే క్రీస్తు చిత్తములో మరణించి పాతిపెట్టబడ్డాయో, మరియు ఎవరైతే ఆయనలో నూతన సృష్టిగా నూతన జీవము కలిగి నడవడానికి లేపబడ్డారో, వారు తమ పరుగును అక్షరార్థమైన మరణముతో ముగించి మొదటి పునరుత్థానములో వాస్తవమైన నూతన జీవులుగా మేల్కొనడం కోసం వేచియున్నారో – వారందరినీ మేము ***నిజముగా*** మునిగిన వారిగా గుర్తిస్తున్నాము. వారు ఎవరైనప్పటికీ మరియు ఎక్కడ ఉన్నప్పటికీ, అటువంటి వారందరూ క్రీస్తు శరీరమైన **ఆ సంఘము** (***the*** church) యొక్క నిజమైన సభ్యులు; వారు ఆజ్ఞాపించబడిన నీటి సాదృశ్యమును లేదా నీటి బాప్తిస్మమును నెరవేర్చినప్పటికీ లేకపోయినప్పటికీ వారు సభ్యులే. ఖచ్చితంగా, తమ స్వంత చిత్తానికి చనిపోయి, కేవలం క్రీస్తు చిత్తానికి మాత్రమే సజీవంగా ఉన్న అటువంటి ప్రతిష్ఠితమైన వారు, మన

ప్రభువు యొక్క హెచ్చరికలలో తమ చిత్తమును పాతిపెట్టడమే కాకుండా నీటిలో మునుగుట లేదా పాతిపెట్టబడటం అనే సాదృశ్యము కూడా ***ఉందని*** గ్రహించినప్పుడు, ***వారు*** తమ శిరస్సు మరియు ప్రభువు అయిన ఆయనను అన్ని విషయాలలో అనుసరించడానికి మరియు లోబడటానికి సంతోషిస్తారు – ప్రత్యేకించి వారు శిశువులుగా ఉన్నప్పుడు "***విశ్వాసులు***" కాదని మరియు ఒక నీటి చుక్క ఏ విధంగానూ పాతిపెట్టబడటాన్ని మరియు పునరుత్థానాన్ని సూచించలేదని (సాదృశ్యంగా ఉండలేదని) వారు ఇప్పుడు తెలుసుకున్నారు. దేవుని వాక్యములోని ఈ ఆజ్ఞ యొక్క విలువను మరియు అందాన్ని గ్రహించిన వారు, జ్ఞాపకార్థ భోజనంలో పాలుపంచుకోవడానికి ముందే, (మన ప్రభువు మరియు ఆయన అపొస్తలులు మనకు చూపిన విధంగా) ***వీలైతే*** నీటిలో కూడా ముంచబడాలి. "పరిశుద్ధ లేఖనాలలో అధ్యయనాలు (STUDIES IN THE SCRIPTURES)", సంపుటి 6, అధ్యాయం 10, "నూతన సృష్టి యొక్క బాప్తిస్మము" చూడండి.

ఖచ్చితంగా, కేవలం నిజమైన "గోధుమలు" మాత్రమే ప్రభువు బల్ల వద్దకు వస్తారని మనం ఆశించలేము; మొదటి కూటమిలో [ఇస్కారియోతు] యూదా ఎలాగైతే ఉన్నాడో, అలాగే కొంతమంది "గురుగులు" (tares) కూడా వస్తారని మనం ఎదురుచూస్తున్నాము. అయితే, మనం హృదయాలను విమర్శించలేము మరియు "గోధుమలను", "గురుగుల" నుండి వేరు చేయలేము. కాబట్టి, ఈ విషయంపై దేవుని వాక్యములో బయలుపరచబడిన "దేవుని సంకల్పమంతటిని ప్రకటించడం ద్వారా" మనం మన పూర్తి బాధ్యతను నెరవేర్చిన వారమవుతాము; కాబట్టి, ప్రాయశ్చిత్త రక్తమునందు విశ్వాసము కలిగి ఉండి మరియు విమోచకునికి ప్రతిష్ఠించుకున్నామని చెప్పుకునే ప్రతి వ్యక్తి కూడా, తాను పాలుపంచుకోవాలా వద్దా అనే నిర్ణయాన్ని తనకే విడిచిపెట్టాలి.

# ఎలా పాలుపంచుకోవాలి

## HOW TO PARTAKE

మీ పరిసర ప్రాంతాలలో మీతో పాటు దేవునికి ప్రతిష్ఠించుకున్న ఇతరులు ఎవరైనా ఉన్నట్లయితే, మీరు ఆ విషయాన్ని తెలుసుకోవాలి. మీరు సత్యాన్ని పొందుకున్న కొద్ది కాలానికే వారిని వెతికి పట్టుకొని, ఆ సత్యముతో వారిని ఆశీర్వదించేలా, వారిపై మరియు సత్యముపై మీకు ఉన్న నమ్మకమైన ప్రేమ మిమ్మల్ని నడిపించి ఉండాలి. ఎవరితోనైతే మీరు సహవాసం (fellowship) మరియు సాంగత్యం (communion) కలిగి ఉండగలరో అటువంటి వారు ఉన్నట్లయితే, ఈ జ్ఞాపకార్థ ఆచరణలో మీతో చేరమని వారిని ఆహ్వానించండి; అయితే వారు విమోచన క్రయధనాన్ని (Ransom) నిరాకరించే వారని మీకు తెలిస్తే మాత్రం వారిని ఆహ్వానించవద్దు, లేనియెడల వారిపై అదనపు శిక్షావిధి రావడానికి మీరు సహాయపడిన వారవుతారు.

పరిస్థితులు అనుమతించినంత వరకు కొంతమందితో లేదా చాలా మందితో కలవండి, కానీ క్రీస్తులో సహవాసం మరియు ఐక్యత అనే స్ఫూర్తి లేని జనసమూహంతో కలవడం కంటే, జ్ఞాపకార్థ ఆచరణ స్ఫూర్తిలోకి మీతో పాటు ప్రవేశించగల కొద్దిమందితో కలవడం ఎంతో ఉత్తమం.

ఈ సందర్భం కోసం, వీలైతే మన ప్రభువు ఉపయోగించినటువంటి మరియు ప్రస్తుతం హెబ్రీయులు ఉపయోగిస్తున్నటువంటి పులియని రొట్టెను సిద్ధం చేయండి; ఎందుకంటే స్వచ్ఛమైన, మధురమైన, పులియని రొట్టె – ఏ పాపము ఎరుగని (పులిసిన పిండి పాపమునకు సాదృశ్యం), పరిశుద్ధుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్న దేవుని గొర్రెపిల్ల యొక్క పాపము లేని శరీరానికి చక్కని సాదృశ్యముగా ఉంటుంది. ప్రభువు ఆదేశించినట్లుగా "ద్రాక్షావల్లి లేదా చెట్టు ఫలము (the fruit of the

vine)” నుండి తీసిన ఏదైనా పానీయమును సిద్ధం చేయండి. నిస్సందేహంగా, ఆయన మరియు ఆయన శిష్యులు తక్కువ గాఢత గల ద్రాక్షారసాన్ని (light wines) ఉపయోగించారు, మరియు ద్రాక్షారసమే నిశ్చయముగా అత్యంత అనువైన సాదృశ్యమని మేము పరిగణిస్తున్నాము. అయితే, మన ప్రభువు ద్రాక్షారసము (wine) అని ప్రత్యేకించి చెప్పకుండా, కేవలం “ద్రాక్షావల్లి ఫలము (fruit of the vine)” అని మాత్రమే పేర్కొన్నారు. కాబట్టి, ఎండబెట్టిన ద్రాక్షపండ్లయిన ఎండిన ద్రాక్షలను లేదా కిస్మిస్లను (raisins) ఉడకబెట్టి తీసిన రసమును ఉపయోగించడంలో ఎటువంటి అభ్యంతరం ఉండదని మనం భావించవచ్చు. మరియు ద్రాక్షారసము ఎంత వాస్తవమో, ఇది కూడా ఖచ్చితంగా అంతే వాస్తవమైన “ద్రాక్షావల్లి ఫలము” అవుతుంది.

ద్రాక్షారసమునే (wine) ఉపయోగించాలని మనస్సాక్షిపూర్వకమైన కోరిక ఉన్న వారికి మేము ఈ ఎండు ద్రాక్షరసాన్ని (raisin-liquor) బలవంతంగా సూచించడం లేదు; అయితే, మన పరిస్థితులు, వాతావరణం, అలవాట్లు మొదలైనవి ప్రాచీన సంఘం ఉన్నప్పటి పరిస్థితుల కంటే ఎంతో భిన్నంగా ఉన్నాయని మాత్రమే అందరికీ గుర్తుచేస్తున్నాము. అంతేకాకుండా, మన కాలంలో లభించే మత్తు కలిగించే అనేక ద్రాక్షారసాలతో తన రక్తమును సాదృశ్యంగా చూపాలని మన ప్రభువు కోరుకుంటారని మేము ఎంతమాత్రం విశ్వసించలేకపోతున్నాము– ముఖ్యంగా కొందరు పరిశుద్ధులు శరీర బలహీనతను వారసత్వంగా పొంది ఉండవచ్చు అనే వాస్తవాన్ని బట్టి, ఆ చిన్న రుచి కూడా వారిలో గొప్ప శోధనను తిరిగి ప్రేరేపించే అవకాశం ఉంది. “తన సహోదరునికి అడ్డమైనను ఆటంకమైనను కలుగజేయకూడదని ప్రతివాడును నిశ్చయించుకోవాలి”. ఒకవేళ మనస్సాక్షిని బట్టి ద్రాక్షారసమే శ్రేష్టమని భావిస్తే, తక్కువ గాఢత గల ద్రాక్షారసాన్ని (light wine) ఎంచుకోండి లేదా ఎండు ద్రాక్షరసంతో కొద్దిగా ద్రాక్షారసాన్ని కలిపి ఉపయోగించవచ్చు.

జ్ఞాపకార్థ ఆరాధన చాలా సరళంగా ఉండాలి – ఇది ప్రధానంగా **సహవాసము (*communion*)** కోసం ఉన్న సమయము. రొట్టె మరియు ద్రాక్షారసము కొరకు కూటమి మధ్యలో ఒక బల్లను కలిగి ఉండండి. ఒక కీర్తన పాడిన తర్వాత, సహోదరులలో ఒకరు ఎంచుకున్న కొన్ని మాటలలో ఆ ఆరాధన యొక్క ఉద్దేశ్యాన్ని వివరించి, ఈ విషయానికి సంబంధించిన కొన్ని లేఖన వచనాలను చదవాలి. తర్వాత, మరొకరు జీవాహారమును (Bread of Life) బట్టి, అనగా మన ప్రభువు యొక్క విరవబడిన శరీరమును బట్టి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి; ఆ తర్వాత పులియని రొట్టెను (లేదా మరింత సౌకర్యవంతంగా ఉంటే సోడా బిస్కట్లు) పాలుపంచుకునే వారందరికీ అందించాలి. ఈ సమయంలో, జీవాహారము (Bread of Life) గురించి కొన్ని మాటలు చెప్పడానికి అవకాశం ఇవ్వవచ్చు, లేదా " పరిశుద్ధ లేఖనాలలో అధ్యయనాలు (STUDIES IN THE SCRIPTURES)" సంపుటి 6, అధ్యాయం 11 నుండి కొంత భాగాన్ని చదివి వినిపించవచ్చు. ఆ తర్వాత "గిన్నె"ను బట్టి, మరియు దానిలో సాదృశ్యంగా ఉన్న అమూల్యమైన రక్తమును బట్టి కృతజ్ఞతా ప్రార్థన చేయాలి, ఆపై "ద్రాక్షావల్లి ఫలము (fruit of the vine)" తో ఉన్న ఆ గిన్నెను అందరికీ అందించాలి. ఇక్కడ అమూల్యమైన రక్తము గురించి కొన్ని మాటలు చెప్పడానికి అవకాశం ఇవ్వవచ్చు. అయితే ఈ కూటము నందు చర్చలకు దూరంగా ఉండండి. ఇతర సందర్భాలలో విశ్వాసము కొరకు ఆసక్తిగా పోరాడటం ఎంత సముచితమైనప్పటికీ, ఇది అటువంటి సందర్భం కాదు. ఇది మన విమోచకుడు మరియు ప్రస్తుతం రాజుగా ఉన్న ప్రభువుతో సహవాసము మరియు సాంగత్యము (communion) కలిగి ఉండవలసిన కూటము. ఎవరైనా వాదించే స్వభావం కలవారిగా కనిపిస్తే, వారిని మాట్లాడనివ్వండి, కానీ ఇతరులు చర్చలకు దూరంగా ఉండాలి; తద్వారా మన ఆశీర్వాదం కోసం ప్రభువు నియమించిన ఆయనతో మనకున్న ఆ ప్రత్యేక సాంగత్యపు పవిత్ర క్షణాలు భంగం కాకుండా ఉంటాయి.

నిష్కపటమైన, ఆసక్తిగల హృదయాలతో జ్ఞాపకార్థ ఆచరణను జరుపుకునే వారు గొప్ప మరియు నూతన ఉత్సాహాన్ని కలిగించే ఆశీర్వాదాన్ని పొందుతారు; దీని కోసం ఆరాధన మధ్యలో నిశ్శబ్దంగా ఉండే సమయాలు ఉండటం మంచిది, ఆ సమయంలో ఎవరూ వినబడేలా మాట్లాడకూడదు మరియు అందరి హృదయాలు ప్రభువుతో సాంగత్యంలో (communion) ఆయనకు చాలా దగ్గరగా రాగలవు – అనగా గడిచిన మరియు ప్రస్తుత ఆయన ప్రేమను గ్రహించడంలో, మరణము వరకు ఆయన నమ్మకమైన అనుచరులుగా ఉంటామని చేసిన ప్రతిజ్ఞను పునరుద్ధరించుకోవడంలో, గత సంవత్సరంలో ఆ ప్రతిజ్ఞ ఎలా నిలబెట్టబడిందో లేదా ఉల్లంఘించబడిందో అని ఆలోచించడంలో, మరియు మన ప్రభువుతో కలిసి ఉమ్మడి వారసత్వాన్ని పొందే బహుమతిని లక్ష్యంగా పెట్టుకొని, మనకు ఆహ్వానించబడిన ఆ పందెంలో సహనంతో పరిగెత్తాలని మరలా నిశ్చయించుకోవడంలో ఈ నిశ్శబ్ద సమయం తోడ్పడుతుంది.

జ్ఞాపకార్థ ఆచరణను ముగించడానికి మన కీర్తనల పుస్తకం (Hymn-book) లోని 276వ సంఖ్య గల కీర్తన ఎంతో చక్కగా మరియు సముచితంగా ఉంటుంది. మరియు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న మనలాంటి అమూల్యమైన విశ్వాసము గల వారు కూడా అదే గొప్ప బలియాగమును స్మరించుకుంటున్నారని, అదే కృపామయుడైన ప్రభువు గురించి ఆలోచిస్తున్నారని, అదే అత్యంత గొప్పవియు మరియు అమూల్యమైనవియునైన వాగ్దానాల ద్వారా ఆదరణ మరియు ప్రోత్సాహాన్ని పొందుతున్నారని, అదే కృపామయుడైన రాజు యొక్క కృప ద్వారా ఇకనుండి ఆయన సేవలో మరియు ఆయన ప్రజల సేవలో మరింత గొప్ప సేవను మరియు మరింత గొప్ప త్యాగాలను చేయాలని నిశ్చయించుకుంటున్నారని, మరియు అదే స్తుతి ఆరాధన గీతంతో ముగిస్తున్నారని గ్రహించడం నిశ్చయముగా మన సంతోషాన్ని రెట్టింపు చేస్తుంది.

"మధురమైన ఈ క్షణాలు, సమృద్ధియైన ఆశీర్వాదాలతో నిండినవి,
ఈ విధముగా, సిలువ యెదుట మనము గడుపుదుము;
పాపుల స్నేహితుడై లేచిన ప్రభువు నుండి
జీవమును, ఆరోగ్యమును మరియు సమాధానమును పొందుకుంటూ."

మొదటి ప్రభువు రాత్రి భోజనము గురించి ఇలా వ్రాయబడింది: "వారు ఒక కీర్తన పాడి బయటకు వెళ్ళిరి." మనం కూడా అలాగే చేద్దాము. ప్రతి ఒక్కరు తమ హృదయాలను నింపుకొని తమ ఇళ్లకు వెళ్ళాలి. ఈ సందర్భంలో, సాధారణంగా ఆరాధన తర్వాత ఉండే సాధారణమైన శుభాకాంక్షలను మరియు అన్ని రకాల సామాన్యమైన మాటలను, ఆలోచనలను విరమించుకోవాలని మేము సూచిస్తున్నాము. ఈ విధంగా, మనం ప్రభువుతో మనకున్న సాంగత్యమును మరియు సహవాసమును మరికొంత కాలం కొనసాగించవచ్చు. మరుసటి రోజంతా ఆయనను మీ దృష్టిలో ఉంచుకోండి. ఏ పాపము ఎరుగని ఆ నిర్దోషికి వ్యతిరేకంగా ప్రజలు చేసే అల్లరిని వినండి. యెరూషలేములోని మత గురువుల (clergy) ద్వారా వారు ఎలా ప్రేరేపించబడ్డారో చూడండి. హేరోదు మరియు అతని సైనికుల ఎదుట ఆయనను చూడండి. పరిహాసము కోసం రాజు వలె వస్త్రములను ధరింపజేసి, ముళ్ళ కిరీటమును పెట్టి, ఆపై ఆయనను కొడుతూ, ఆయనపై ఉమ్మివేస్తుండగా ఆయనను చూడండి.

ఆయనను ఒక నేరస్థునిగా సిలువ వేయబడటం చూడండి, మరియు ఆయన చేసిన అత్యంత కృపాభరితమైన కార్యములను బట్టే ఆయనను "వీడు ఇతరులను రక్షించెను, తనను తాను రక్షించుకొనలేడు" అని ఎగతాళి చేయుటను చూడండి. ఆయన తనను తాను రక్షించుకోగలరని గుర్తుంచుకోండి; ఆయన అడిగి ఉంటే తనను విడిపించడానికి మరియు

రక్షించడానికి "పన్నెండు సేనా దళాల (legions) కంటే ఎక్కువ మంది దేవదూతలను" పొంది ఉండేవారని గుర్తుంచుకోండి; ఆయన తన శత్రువుల కోసం మరియు తనను దూషించే వారి కోసం చనిపోవడానికి బదులుగా, వారిని నాశనం చేసి ఉండగలరని గుర్తుంచుకోండి; మరియు మన పునరుత్థానము మరియు నిత్యజీవము యొక్క నిరీక్షణ అనేది, ఆయన మన విమోచన క్రయధన వెల (Ransom-Price) గా తనను తాను ఇష్టపూర్వకముగా అర్పించుకోవడం పైనే ఆధారపడి ఉందని గుర్తుంచుకోండి. మన మీద మరియు అందరి మీద ఆయనకు ఉన్న ప్రేమను పరిగణనలోకి తీసుకుంటే, అది సిలువ యొక్క మంచి సైనికులుగా మరియు ఆయన అనుచరులుగా మనం మరిన్ని కష్టాలను ఓర్చుకోవడానికి మనలను నిశ్చయముగా బలపరుస్తుంది. అవును, పాపుల నుండి తన మీద వచ్చిన ఇంతటి విరోధాన్ని సహించిన ఆయనను మనము పరిగణనలోకి తీసుకుందాము; అప్పుడు, ప్రస్తుతం మన శోధన మరియు క్రమశిక్షణ కొరకు అనుమతించబడిన ఈ తేలికపాటి శ్రమల వలన మన మనస్సులు అలసిపోకుండా, నిరుత్సాహపడకుండా ఉంటాయి. ఈ శ్రమలను విశ్వాసపూర్వకంగా సహిస్తే లేదా ఓర్చుకున్నట్లయితే, అవి మనకు అత్యంత గొప్పదైన మరియు నిత్యమైన మహిమను కలిగిస్తాయి.

## బ్రూక్లిన్, న్యూయార్క్‌లో జరిగే ఆచరణ

## THE CELEBRATION AT BROOKLYN, N. Y.

యధావిధిగా, బ్రూక్లిన్ లోని సంఘము "మనకొరకు వధింపబడిన మన పస్కా గొర్రెపిల్లయగు క్రీస్తును" కొనియాడుతుంది. బ్రూక్లిన్ ట్యాబర్నెకల్ తగినంత సామర్థ్యం లేనందున, ఈ ఆరాధన బ్రూక్లిన్ అకాడమీ ఆఫ్ మ్యూజిక్ (సబ్వే మరియు అన్ని కార్ లైన్లకు సమీపంలో ఉన్న లాఫాయెట్ అవెన్యూ) లో జరుగుతుంది. ఏప్రిల్ 20, ఆదివారం రాత్రి సరిగ్గా 8 గంటలకు ఆరాధన ప్రారంభమవుతుంది.

యేసుక్రీస్తు యొక్క గొప్ప పాప–ప్రాయశ్చిత్తమునందు భక్తిశ్రద్ధలు గల విశ్వాసులందరూ మాతో కలిసి ఈ జ్ఞాపకార్థ ఆచరణలో పాలుపంచుకోవాలని హృదయపూర్వకముగా ఆహ్వానించబడుతున్నారు – వారు ఏ విధముగా బాప్తిస్మము పొందినప్పటికీ, మరియు వారు ఏ శాఖకు (denomination) చెందినవారైనప్పటికీ లేదా ఏ శాఖతోనూ సంబంధం లేనివారైనప్పటికీ వారందరికీ ఆహ్వానమున్నది. ప్రభువు బల్ల అనేది ఆయనకు చెందిన వారందరి కోసం ఉద్దేశించబడింది.

శారీరకంగా బలహీనంగా ఉన్న లేదా అనారోగ్యంతో ఉన్న సహోదరులకు, వారు బ్రూక్లిన్ ట్యాబర్నెకల్ కు పోస్టుకార్డు ద్వారా అభ్యర్థన పంపడం ద్వారా వారి ఇళ్ల వద్దనే ఈ స్మారక చిహ్నాలను [రొట్టె మరియు ద్రాక్షారసము] అందించవచ్చు.

-------------------------

# బలియాగపు రొట్టె మరియు గిన్నె

## THE SACRIFICIAL LOAF AND CUP

విరిగిన రొట్టె – ఎర్రని ద్రాక్షారసం గిన్నె,
మంచు వంటి బల్లపై ఉంచబడినవి;
ఆహా! ఇవన్నీ అద్భుతమైన బలికి చిహ్నాలు –
***ఆయన*** చెల్లించిన ఖరీదైన వెల!
ఆ అమూల్యమైన శరీరం – నా కొరకు ఒకసారి విరవబడింది,
ఆ అమూల్యమైన రక్తం– ఒకసారి చిందించబడింది;
***నా కొరకు*** – ఆయన ద్వారా నేను స్వతంత్రుడను కావాలని,
అవును, విముక్తి – మరణము మరియు దోషము నుండి!

మరియు ఈ విరిగిన రొట్టెకు, ఈ ఎర్రని ద్రాక్షారసానికి,
ఇంకా ఏదైనా లోతైన అర్థం ఉందా?
ఆహా, అవును! కృప ద్వారా నేను ***ఆయనలో ఒక భాగమును***,
ఆయన శ్రమలను సంపూర్ణం చేయడానికి.
***నా శరీరము నా ప్రభువుతో*** కూడా ***విరవబడాలి***,
***నా రక్తము ఆయన రక్తముతో*** కూడా ***చిందించబడాలి***,
మరియు నేను ఆయనతో కలిసి ***మరణించినట్లే***, ఆయనతో కలిసి ***జీవిస్తాను***,
నా నిత్య మహిమ గల శిరస్సైన ఆయనతో!

ఓ అద్భుతమైన రహస్యమా! ఓ మహిమ గల ఆలోచనా!
ఆయనతో కలిసి మరణం ద్వారా నేను లేచెదను!
ఆయనతో కూడా శ్రమపడితే, నేను కూడా ఆయనతో ఏలుదును,
ఆకాశమండలమందు జయశీలుడనై!

అయినప్పటికీ ఈ రాత్రి – పరచబడిన ఈ మంచు వంటి బల్ల ముందు,
ఈ రొట్టె మరియు ద్రాక్షారసముతో,
ఓ నా ప్రాణమా, నా ప్రాణమా, నీవు నిజముగా చెప్పగలవా,
“ఈ వాగ్దానములు నావే” అని?

***నీ చిత్తమంతా ఆయన చిత్తముతో పూర్తిగా ఏకీభవించి ఉందా,***
***ఆ చిత్తము ఏదైనప్పటికీ?***

నీ జీవితమనే ద్రాక్షారసము ఆ విధముగా బయటకు ప్రవహించి,
నీవు నలిగిపోవడానికి సిద్ధంగా ఉన్నావా?
నీ జీవితము కంటే ఇతర జీవితాలను నింపి, దీవించి మరియు పోషించుటకు,
అవి చిగురించి పుష్పించేలా చేయడానికి?
నీ విరవబడిన జీవితము ఇతరుల కొరకు పనిచేస్తుందని
నీవు ***సంతోషముగా*** మరియు ***కృతజ్ఞతతో*** ఉన్నావా?

మరియు నీవు ఆయన అమూల్యమైన చిత్తానికి "**అవును**" అని చెప్పగలవా,
కన్నీళ్లతో మసకబారిన కళ్లతోనైనా,
నొప్పి కలిగించే వణుకుతున్న పెదవులతోనైనా మరియు దడదడలాడే
హృదయంతోనైనా?
మరియు నీ నిస్సహాయ హృదయం ఏదైతే తన సొంతమని భావించిందో,
దానిని ఆయన ప్రేమ నిరాకరించి,
దానికి బదులుగా నీకు అర్థం కాని అనుభవాలను –
నడవడానికి కష్టతరమైన మార్గాన్ని
నీ ముందుకు తెచ్చినప్పుడు [నీవు "అవును" అని చెప్పగలవా?]

ఆయనను ఇంకా **నమ్ముతూ**, నిశ్శబ్దంగా ప్రేమతో నిరీక్షిస్తూ,

ఆయన "ఇక చాలు, నా బిడ్డా,

పైన ఉన్న నీ ఇంటికి (పరలోకానికి) రా" అని చెప్పేంత వరకు,

నీవు ఇంకా "**ఆమేన్**" అని చెప్పగలవా?

మరియు ఆయన సత్యము అపహాస్యం చేయబడి, తృణీకరించబడినప్పుడు,

మరియు ఆయన ప్రియమైన "దాసుడు" (Servant), తన పరమ ప్రభువు వలెనే,

అవమానించబడి, ముళ్ళ కిరీటము ధరింపజేయబడినప్పుడు,

నీవు ఆయన వాక్యమును నీ సొంతమని ఒప్పుకోవడానికి ***మరింతగా*** సంతోషిస్తావా?

"అవును, **అవును**!" నా సంతోష హృదయము సమాధానమిస్తోంది,

"ఈ ***ప్రత్యేక హక్కును*** నా సొంతమని ఒప్పుకోవడానికి నేను సంతోషిస్తున్నాను!

మరియు నేను నా సిలువను ముద్దు పెట్టుకుంటాను, మరియు నీ సింహాసనాన్ని పంచుకోవడానికి,

ప్రియమైన ప్రభువా, **నీ సమయం** కోసం వేచి ఉంటాను."

అప్పుడు, ఓ నా ప్రాణమా, ఈ స్మారక చిహ్నాలు నీ కోసమే –

ఈ విరివబడిన రొట్టె, ఈ ద్రాక్షారసము –

మరియు నీవు ఆయన అమూల్యమైన వాగ్దానాలను నీవని చెప్పుకోవచ్చు,

ఎందుకంటే అవి నిజముగా నీవే.

సమయం మించిపోతోంది – అంతము సమీపిస్తోంది –

మరియు మనం ఇక్కడ సమావేశమైనప్పుడు,

ప్రియమైన సహోదరులారా, ఈ పరిశుద్ధ విందులో పాలుపంచుకోవడానికి,
ఆ సమయం దగ్గరగా ఉందని మనకు తెలుసు
ఆయన ప్రియమైన వారందరూ తమ స్వగృహానికి (పరలోకానికి)
చేర్చబడే సమయం,
మన కన్నీళ్లన్నీ తుడిచివేయబడతాయి,
మరియు ఇక్కడ మనల్ని క్రుంగదీసే నీడలన్నీ
సంపూర్ణమైన రోజుకు దారినిస్తాయి.
కాబట్టి, ఇప్పుడు మనం సంతోషముతో పాలుపంచుకుందాం,
మన ప్రయాణం దాదాపు ముగింపుకు వచ్చింది;
పరలోకపు కొండలపై వెలుగు ఉదయిస్తోంది!
మన రాజు తలుపు దగ్గరే ఉన్నారు!

— అలిస్ జి. జేమ్స్. (ALICE G. JAMES)

---

